




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 92 | కర్నూలు | శనివారం 26 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi







# వారిని వెతికి వెనక్కి పంపండి..

## అన్ని రాష్ట్రాల సీఎంలకు అమిత్ షా కీలక ఆదేశం..!



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. దాడి జరిగిన మరుసటి రోజే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పాకిస్తానీ వీసాలను నిలిపివేయడం వంటి అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో, భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ ప్రజలు ఏప్రిల్ 27 లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. హోం మంత్రిత్వ శాఖ ఇప్పుడు మరో పెద్ద నిర్ణయం తీసుకుంది. పాకిస్తానీయులందరినీ బహిష్కరించాలని, పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని సూచనలు జారీ చేసింది.హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం తర్వాత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని కోరారు. ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా మాట్లాడారు. తమ తమ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరినీ గుర్తించి, వారు త్వరగా పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. అధికారులతో సమావేశం తర్వాత హోంమంత్రి ఈ పెద్ద నిర్ణయం తీసుకున్నారు.పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్‌పై కేంద్రం మరిన్ని కఠిన నిర్ణయాలకు సిద్ధమయ్యింది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఫోన్ చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పాకిస్తానీయుల అన్ని వీసాలను కేంద్రం రద్దు చేసినట్లు గుర్తు చేశారు. తాత్కాలిక వీసాలను కూడా రద్దు చేశారు. దేశవ్యాప్తంగా అక్రమంగా ఉంటున్న పాక్ పౌరులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో పాక్ పౌరులపై పోలీసులు నజర్ పెట్టారు. పాక్ పౌరుల వివరాలు సేకరించారు. హైదరాబాద్‌లో 208 మంది పాక్ పౌరులు ఉన్నట్టు గుర్తించారు. రెండు రోజుల్లో పాక్ వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టింది తెలంగాణ పోలీస్ శాఖ.గురువారం(ఏప్రిల్ 24) ముందుగా, ఏప్రిల్ 27 నుండి పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు భారతదేశం ప్రకటించింది మరియు పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించింది. వీసాలను రద్దు చేయాలనే నిర్ణయం ఇప్పటికే హిందూ పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన దీర్ఘకాలిక వీసాలకు (ఒువ) వర్తించదని, వారి వీసాలు చెల్లుబాటులో ఉంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.రెండు రోజుల క్రితం బుధవారం(ఏప్రిల్ 23), ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (అఊా) సమావేశంలో, పాకిస్తాన్‌పై అనేక కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.పాకిస్తాన్ జాతీయులకు భారతదేశం జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలను ఏప్రిల్ 27 నుండి రద్దు చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే, పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటులో ఉంటాయి. భారతదేశంలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరూ వారి వీసా గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో పాటు, భారత పౌరులు కూడా పాకిస్తాన్‌కు వెళ్లవద్దని, పాకిస్తాన్‌లో ఉన్న భారతీయ ప్రజలు త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించారు.పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ దాడిలో 28 మంది మరణించారు. అంతకుముందు, నవంబర్ 26, 2008న ముంబై ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది.

# హై అలర్ట్..


## హైదరాబాద్‌లో కట్టుదిట్టమైన భద్రత



హైదరాబాద్, ఏప్రిల్ 25(శ్రీచక్ర) : భాగ్యనగరంలో హై అలర్ట్ కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో హైదరాబాద్‌లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీలోని చార్మినార్ వద్ద లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. నల్ల రిబ్బన్లు ధరించి ప్రార్థనలకు హాజరవ్వాలని ముస్లింలకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. మరికాసేపట్లో చార్మినార్ మక్కా మసీద్ వద్ద ముస్లింల ప్రార్థనలు ప్రారంభంకానున్నాయి. ఈక్రమంలో చార్మినార్ వద్ద భద్రతను సౌత్ జోన్ డిసిపి స్నేహ మిశ్రా పర్యవేక్షిస్తున్నారు .మరోవైపు.. పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను అంతమొందించాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు న్యాయం చేయాలంటూ దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిరసనలు చేపడుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లోని బేగంబజార్లోని వ్యాపారస్తులు నిరసన చేపట్టారు. పహెల్గామ్ టెర్రరిస్ట్ దాడికి నిరసనగా మధ్యాహ్నం వరకు బేగంబజార్ బంద్‌కు బేగంబజార్ వ్యాపారస్తులు పిలుపునిచ్చారు. టెర్రరిస్టుల చిత్ర పటాలను దహనం చేసి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపారస్తులు భారీగా ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ ఎన్ని కవ్వింపు చర్యలు చేసిన భారత్ భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రధాని మోడీకి భారత ప్రజలు అండగా ఉంటారని బేగంబజార్ వ్యాపారస్తులు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై అతి త్వరలో భారత్ ప్రతీకారం తీసుకుం టుందని నమ్మకం ఉందన్నారు. దాడిలో మృతి చెందిన వారికి ర్యాలీగా వ్యాపారస్తులు శ్రద్ధాంజలి ఘటించారు.

# ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ కన్నుమూత

బెంగళూరు(శ్రీచక్ర) : ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు.1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు.ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం



# కస్తూరిరంగన్ మృతిపట్ల సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం



అమరావతి, ఏప్రిల్ 25(శ్రీచక్ర) : ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కె.కస్తూరి రంగన్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. డాక్టర్ కె.కస్తూరి రంగన్ ఒక అసాధారణమైన శాస్త్రవేత్త అని కొనియాడారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్‌గా, తొమ్మిది సంవత్సరాల పాటు భారతదేశం యొక్క అంతరిక్ష కార్యక్రమాలను విజయవంతంగా నడిపించారని అన్నారు. అంతరిక్ష శాస్త్రం కంటే మించి ఆయన సేవలు విస్తరించాయన్నారు.ఒక విద్యావేత్తగా, జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. భారతదేశంలోని విద్యా భవిష్యత్తును ఒక రూపు ఇచ్చారని చెప్పుకొచ్చారు. . భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతరిక్ష- ఆధారిత హై ఎనర్జీ ఆస్ట్రానమీ ఒబ్జర్వేటరీని కస్తూరి రంగన్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకు వెళ్లారని అన్నారు. ఇది ఆయన నాయకత్వంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి లభించాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహోద్యోగులకు ప్రగాడ సానుభూతి తెలియజేస్తున్నాను అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.ఇస్రో మాజీ ఛైర్మన్ కె.కస్తూరి రంగన్ (84) కన్నుమూశారన్న వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరనిలోటన్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా ఉన్న కస్తూరిరంగన్... పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.

# సీబీఎన్ బ్రాండ్‌తో ఉక్కు రంగంలో పెట్టుబడులు

## ముంబైలోని ఇండియా స్టీల్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరించిన మంత్రి టి.జి భరత్




ముంబై, ఏప్రిల్ 25 (శ్రీచక్ర): ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. భారత ఉక్కు మంత్రిత్వ శాఖ మరియు ఫిక్కి ఆధ్వర్యంలో ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కు రంగంపై 6వ అంతర్జాతీయ ప్రదర్శన - సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ బృందం పాల్గొనింది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతినిధులు వచ్చారు. ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.ఎగ్జిబిషన్‌లో భాగంగా రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ - అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర భారీ పరిశ్రమలు ఌ ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఈవై మాడరేటర్ వినాయక్ విపుల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో మంత్రి టి.జి భరత్ ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు దూరదృష్టితో హైదరాబాద్ ఇప్పుడు మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని పెట్టుబడిదారులతో పంచుకున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే ఏపీకి పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు. విజన్ 2029, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో రెండు దశల్లో రూ.1,47,162 కోట్ల వ్యయంతో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా మేనేజ్‌మెంట్ సంవత్సరానికి మొత్తం 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారుల ప్రశ్నలన్నింటికీ తాము సమాధానమిచ్చి వారి సందేహాలన్నీ నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. వీరితో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంలో వాదనలు వినిపించిన కేంద్రం




కొత్త వక్ఫ్ చట్టాల అమలుపై పాక్షికంగా లేదా పూర్తిగా స్టే విధించడాన్ని తాము వ్యతిరేకిస్తామని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తేల్చిచెప్పింది. మోదీ సర్కారు కొత్తగా తెచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై అత్యున్నత న్యాయస్థానంలో ఇవాళ వాదనలు వాడి వేడిగా జరిగాయి. ఇప్పటికే పలు పార్టీలు, ముస్లిం సంఘాలు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వేసిన పిటిషన్లను సుప్రీం కోర్టు విచారిస్తున్న సందర్భంలో కేంద్రం తమ స్టాండ్‌ను సుప్రీం కోర్టుకు నివేదించింది.కోర్టులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చట్టబద్ధమైన నిబంధనలను నిలిపివేసే అధికారం లేదని కేంద్రం సుప్రీం కోర్టుకు తెలియచెప్పే ప్రయత్నం చేసింది. "పార్లమెంట్ చేసిన చట్టాలకు రాజ్యాంగబద్ధత ఉంది. కోర్టు మధ్యంతర స్టే అధికారాల సమతుల్యత దీనికి విరుద్ధం" అని కోర్టుకు తెలిపింది.ముస్లింయేతర సభ్యులు కేంద్ర వక్ఫ్ కౌన్సిల్ మరియు రాష్ట్ర-నిర్దిష్ట వక్ఫ్ బోర్డులలో భాగంగా ఉండాలని, కనీసం ఐదు సంవత్సరాల పాటు ముస్లింలుగా ఉన్నవాళ్లు మాత్రమే వక్ఫ్ విరాళాలు ఇవ్వవచ్చు అనే నియమాలు ఉన్న కొత్త చట్టాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇవాళ విచారిస్తోంది. కాగా, కొత్తగా తెచ్చిన సవరణ చట్టం ముస్లింల బహుళ ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని పిటిషనర్లు కోర్టులో వాదించారు.

# సంపాదకీయం

## పీఓకే విలీనమే పరిష్కారమా...

పహల్గామ్ లో ఉగ్రదాడితో అందాల కశ్మీరం... అల్లకల్లోలంగా మారింది. ఉగ్రతూటాకు ఆ ప్రాంతం అల్లాడిపోయింది. ముష్కరుల రాక్షసకాండకు 26 మంది అమాయకులు బలయ్యారు. దీంతో భారత్, పాక్ మధ్య వివాదం మరింత ముదిరింది. భారత్ సరిహద్దుల్లో ఆయుధాలు సిద్ధం చేసుకుంటూనే... పాక్‌కు వెన్నులో వణుకుపుట్టేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఖరాకండిగా పాక్‌తో దౌత్య సంబంధాలు తెంచేసుకుంది. పహల్గామ్ ఉగ్రదాడిని అమెరికా, రష్యా, చైనా, శ్రీలంక, ఇటలీ, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలుదేశాలు ఖండించాయి. ఉగ్రవాదుల ఏరివేతకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై పోరాటంలో మద్దతుగా ఉంటామని ప్రకటించాయి. దీంతో ప్రపంచదేశాల సపోర్టుతో పాక్‌ను భారత్ ఒంటరిని చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తోంది. ఇటు జీ20 దేశాల రాయబారులతోనూ భారత విదేశాంగ శాఖ భేటీ అయ్యింది. దౌత్యవేత్తలకు పహల్గామ్ ఉగ్రదాడి గురించి కళ్లకు కట్టినట్లు వివరించారు భారత విదేశాంగ అధికారులు. ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న తీరును? భారత్‌పై పాక్ పదేపదే కవ్వింపులకు దిగుతున్న పరిణామాలను దౌత్యవేత్తలకు తెలియజేశారు. పాక్ కుట్రలను ఇటు అఖిలపక్ష సమావేశంలోనూ వివరించింది కేంద్రం. రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాక్ తీరుపై అన్నిపార్టీలు కన్నెర్ర చేశాయి. పాక్ విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా స్వాగతిస్తామంటూ కాంగ్రెస్ అగ్రనేతలు సైతం మద్దతిచ్చారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ విలీనం' భారత్‌లో రాజకీయంగా, భద్రతపరంగా అత్యంత చర్చనీయమైన అంశం. ఈ విషయంపై భారత్‌లో ప్రభుత్వ విధానాలూ, ప్రజల భావోద్వేగాలూ గట్టి స్థాయిలో ఉన్నాయి. పహల్గామ్ ఉగ్రదాడితో మరోసారి పీఓకే విలీనంపై జోరుగా చర్చ జరుగుతోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదుల దుశ్చర్యకు 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశం మొత్తాన్నిగ్భ్రాంతికి గురిచేస్తోంది. అయితే, ఈ దాడిని పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను భారత్ తిరిగి స్వాధీనం చేసుకోడానికి మార్గం సుగమం చేసిందా? పాకిస్థాన్‌తో పూర్తిస్థాయి యుద్ధం జరిగి త్వరలోనే పీఓకే విలీనం అవుతుందా? దాయాది పాకిస్థాన్ కుట్రలకు అడ్డుకట్ట పడుతుందా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేయబోతుందని చెబుతున్నారు. ఇదే సమయంలో తాజాగా, ప్రముఖ జ్యోతిషుడు ఏడాది కిందట చెప్పిన జోస్యం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. పహల్గామ్ దాడి పీఓకేలోని చాలా భూభాగాన్ని భారత సైన్యం స్వాధీనం చేసుకోడానికి కీలక అవకాశం కల్పించిందని, ఈ విషయంలో ఆర్మీ విజయం సాధిస్తుందంటూ రుద్ర కరణ్ ప్రతాప్ అనే జ్యోతిషుడు అంచనా వేశారు. గతంలో ఈయన చెప్పిన జోస్యాలు ఫలించడంతో దీనిపై నమ్మకం పెరిగింది. వాస్తవానికి గతేడాది ఏప్రిల్ మొదటి వారంలోనే ఈ జ్యోతిషుడు.. ప్రధాని మోదీ, పీఓకే స్వాధీనం గురించి జాతకం చెప్పడం విశేషం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం కుజ మహదశలోకి ప్రవేశించారని, మూడోసారి ఆయన పదవిలోకి వచ్చి.. దేశ భూభాగానికి సంబంధించిన వివాదాలపై దృష్టిసారించి సత్ఫలితాలు సాధిస్తారన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఏప్రిల్ 2025 నుంచి సెప్టెంబరు 2025 మధ్య భారత్‌లో విలీనం అవుతుందని 2024 ఏప్రిల్ 6న ట్వీట్ చేశారు. దీనికి ప్రత్యేక క్రెడిట్ లేదా గుర్తింపు అవసరం లేదంటూ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం అప్పట్లో తాను పెట్టిన పోస్ట్‌ను జ్యోతిషుడు రీపోస్ట్ చేస్తూ.. "ఏప్రిల్ 22, 2025 నాటి సంఘటనలు ఒక కీలకమైన క్షణాన్ని సూచిస్తాయి.. పహల్గామ్‌లో జరిగిన ఒక దారుణమైన, పిరికిపంద ఉగ్రవాద దాడి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను రేకెత్తిస్తుంది.. ఈ సమయంలో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లోని గణనీయమైన భాగాన్ని భారత సైన్యం తిరిగి స్వాధీనం చేసుకుంటుంది" అని ట్వీట్ చేశారు. దేశ విభజన అనంతరం 1947లో పాకిస్థాన్ ఆక్రమించుకున్న కశ్మీర్‌లోకి కొంత భూభాగమే పీఓకే. దీనిని అధికారికంగా తమ భూభాగంగా భారత్ భావిస్తుంది. సంవిధాన పరంగా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మొత్తం భారత్‌లో భాగమే. పీఓకేను స్వాధీనం తిరిగి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యమని భారత పార్లమెంటు 1994లో ఏకగ్రీవంగా తీర్మానించింది కూడా. అయితే, విలీనం అంత ఆషామాషీ కాదు. ప్రస్తుతం పాకిస్థాన్ అధీనంలో ఉన్న పీఓకేలో పాక్ సైన్యం ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇటీవల అక్కడ హమాస్ నేతల పర్యటన, ఉగ్రవాద శిబిరాల ఉనికిపై భారత్‌కు ఆగ్రహాన్ని కలిగించాయి. ఉగ్రదాడుల నేపథ్యంలో ఖనీఐపై కేంద్రం మరింత దృష్టి పెట్టే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ–దౌత్యపరంగా: అంతర్జాతీయంగా పాక్‌పై ఒత్తిడి తెచ్చి, దానిని భారత్‌కు తిరిగి అప్పగించే మార్గం (కానీ ఇది చాలా కష్టం). రక్షణ చర్య: సైనిక మార్గంలో తిరిగి స్వాధీనం చేసుకోవడం.

# ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలి

**విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య**







కర్నూలు, ఏప్రిల్ 25 (శ్రీచక్ర): విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కాశ్మీర్ లో ఉగ్రమూకల చేతిలో దారుణంగా హత్య గావింపబడిన హిందూ బంధువులకు అశ్రు నివాళి అందించే శ్రద్ధాంజలి శిబిరంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ కాశ్మీర్ లోని పేహేల్గావ్ లో పాకిస్తాన్ ఉగ్రమూకలు ఏతప్పూ చేయని అమాయక హిందూబంధువులను, నూతనంగా వివాహం చేసుకుని అందమైన తమ వైవాహిక జీవనాన్ని ఆనందంగా గడపాలని వచ్చిన ఆ రెండు జంట,కాళ్ళ పారాణి ఆరకముందే...ఆ అమ్మాయిల భర్తలను వారి కళ్ళెదుటే తలలో బుల్లెట్లు దింపి కాల్చిచంపిన ఆ ముష్కర ఉగ్రవాదులు ఏమి ఆశిస్తున్నారు, హిందువులే వారి లక్ష్యం...భారతదేశంలో మెజారిటీ గా ఉన్న హిందువులను భయభ్రాంతులకు గురి చేసి దేశం వదిలి పారిపోయే లా చేయాలన్నదే వారి లక్ష్యం.దీనికోసం సిగ్గు ఎగ్గూ లేని ఓటుబ్యాంకు రాజకీయాలు చేసే కుహనా లౌకికవాదులు, మేధావులు ఇతోధికంగా వారికి సహాయం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ఒకప్పుడు హిందువు ఉండేవాడు అనే రోజులు రావడానికి ఆశ్చర్య పడక్కరలేదు. కుల,భాష,వర్ణం,వర్గాలకు అతీతంగా ఇప్పటికైనా స్పందించు,ఉగ్రవాదానికీ లేక ఉగ్రవాదికి వ్యతిరేకంగా, మన తీవ్రమైన స్వరాన్ని వినిపించాలని పిలుపునిచ్చారు.విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ... హిందువులలోని అనైక్యత వల్ల రాబోయే రోజుల్లో ఎప్పటికైనా " ఒక మతం(ధర్మం) ఉన్నది ఎప్పుడూ తీవ్రవాదులు ఏమి చేసినా భరిస్తూ నిస్తేజంగా నోరుమూసుకుని పడిఉంటారని,వీళ్ళు ఎప్పటికీ సంఘటితం(కలవలేరన్న) భావన కలిగితేఏదైనా సంఘటన జరిగితే 2 రోజులు మాట్లాడుకుని మర్చిపోతారు అని తెలిసిన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను వెంటాడటం మొదలెడతారు..ఇప్పటికైనా కళ్ళుతెరవండి....అందరూ నావాళ్ళు,అంతా మంచే జరుగుతుందని భావించే నిన్ను,నీ కుటుంబాన్ని, నిర్దాక్షిణ్యంగా ...మతం కోసం మారణ కాండను జరిపే గుంట నక్కలు కాచుకుని ఉన్నాయి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఇంకా విచ్చేసిన ఆర్.యస్.యస్.నాయకులు,కుల సంఘాల కార్యకర్తలు,లితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బి స్వామి( మేడా సుబ్రహ్మణ్యం),విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్,విశేష సంపర్క కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ పహల్గావ్ లోని బైసారం కొండల లోయ ప్రాంతంలోని మైదానంలో " మినీ స్విజర్లాండ్ " గా పిలిచే ఆ ప్రదేశంలో ప్రశాంతంగా అమాయక ప్రజలు ప్రకృతిని ఆస్వాదిస్తున్న వేళ హఠాత్తుగా సైనిక దుస్తుల్లో వచ్చిన 6 ఉగ్రమూకలు మంది నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు, మరో 20 మంది గాయపడడానికి కారకులైనారు. మతం పేరుతో కాశ్మీర్లో పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర మారణ హోమాన్ని ఇకనైనా ఆపకపోతే ఆ దేశంపై యుద్ధం ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. అభం శుభం తెలియని సామాన్య హిందూ ఆడవాళ్లు,మగవాళ్ళు వారి మతాన్ని అడిగి మరి చంపిన పద్ధతిని చూస్తే మతం కోసం మారణ హోమం చేస్తున్న ఉగ్రమూకల పిరికిపంద చర్యలు చాలా తీవ్రంగా ఉండాలని పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమంలో సందడి మహేష్ రాష్ట్ర కోశాధికారి, అనంత విశ్వప్రసాద్ రాష్ట్ర ధర్మ ప్రచార ప్రముఖ, ఈ పూరి నాగరాజు విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, జంపాల నవీన్ కుమార్ జిల్లా సామాజిక ప్రముఖ,శివకోటి చంద్రశేఖర్ జిల్లా మందిర ప్రముఖ, గోరంట్ల రమణ విభాగ్ సమరసత ప్రముఖ, బాబురావు, ఉపేంద్ర నాయక్, అనిల్ సింగ్, ముత్యాల ఈశ్వర్, బీసన్న, జయప్రకాశ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలి

**జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలి :జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




కర్నూలు, ఏప్రిల్ 25 (శ్రీచక్ర): పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎల్డిఎం ను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులకు అనుమతులకు త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం అభినందనీయమన్నారు.. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద వచ్చిన దరఖాస్తులకు సంబంధించి రుణాల మంజూరు వివరాలను రాష్ట్ర స్థాయి నుండి ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం ను ఆదేశించారు... ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలను గుర్తించి పరిశ్రమలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు.. ఈ అంశం పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.. . జిల్లాలో ఉల్లి, మిల్లెట్స్ కు సంబంధించి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారు ముందుకు రావాలని పత్రికా ప్రకటన ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు... పరిశ్రమల శాఖ జిఎం, ఎల్డిఎం లు సమన్వయం తో పనిచేసి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ కి నీటి సరఫరా పైపు లైన్ నిర్మాణపు పనులు ఎంత వరకు వచ్చాయని ఏపీఐఐసీ జడ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.. 67 శాతం పూర్తి అయ్యాయని జడ్ఎం కలెక్టర్ కు వివరించారు..మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి సంబంధించి సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..×రూ.1.08 కోట్ల పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆవెూదంపరిశ్రమలకు ప్రోత్సాహకాల్లో భాగంగా 24 క్లెయిమ్ లకు రూ.1.08 కోట్లకు ఆమోదం తెలపడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా పెట్టుబడి రాయితీ క్రింద 5 క్లెయిమ్స్ కు సంబంధించి రూ. 36,29,038/-, విద్యుత్ ఖర్చు రీయింబర్స్‌మెంట్ క్రింద 9 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.38,76,577/-, వడ్డీ రాయితీ రీయింబర్స్‌మెంట్ క్రింద 10 క్లెయిమ్స్ కు సంబంధించి రూ.33,05,956/- లు పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. కేటగిరీల వారీగా జనరల్ క్రింద 6, ఎస్సీ క్రింద 18 మొత్తంగా 24 మందికి ప్రోత్సాహకాలు మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ ఇన్చార్జి జిఎం అరుణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , ఐలా ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్రనాథ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామచంద్ర రావు, వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భక్తి హృదయాన్ని పవిత్రంగా మార్చుతుంది

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**
**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**




నందికోట్కూర్, టీ 25 (శ్రీచక్ర): భగవత్కథా శ్రవణమునందు ఎవరి నేత్రాలు చెమ్మగిల్లుతాయో వారే ఉత్తమ భక్తులని, నిర్మలమైన భక్తి మనసును శుద్ధిపరచి, పవిత్రంగా మార్చుతుందని, అటువంటి నిర్మలమైన భక్తిని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలి అని, అప్పుడే దేశంతో పాటు ప్రపంచం స్వర్గధామం అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులు వీరం నాగేశ్వరరెడ్డి, తరిగొండ వెంగమాంబ సేవాసమితి అధ్యక్షులు పసుపులేటి నీలిమ, అసిస్టెంట్ ప్రొఫెసర్ యం.పార్వతి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర్ రెడ్డి, అర్చకులు గురు బసయ్య, మంజునాథ, ఆలయ కమిటీ అధ్యక్షులు సాపూరు శంకరప్ప, మహిళా మండలి అధ్యక్షులు, పార్వతమ్మ , మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కాళ్లూరు లక్ష్మి, స్కాలర్స్ పాఠశాల అధ్యక్షులు కాళ్ళూరి శివప్రసాద్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సోమిశెట్టి లత, శెట్టి గిరిజ, శెట్టి రేణుక, రాధా, మల్లేశ్వరమ్మ, అనూష, సౌజన్య, జగదీశ్వరి, సతీదేవి, రజిని, సుగుణ, సాపూరి సుధాకర్, గంగప్ప, కాళ్ళూరి శివప్రసాద్, శెట్టి పెద్ద వీరన్న, సాంబశివప్ప, శెట్టి విజయశంకర్, శెట్టి సుధాకర్, శెట్టి రవీంద్ర ప్రసాద్, సపూరి రవికుమార్, భాగవత సమాజం సభ్యులు జయరాం రెడ్డి, పెద్ద నాగలక్ష్మయ్య, ఎల్. రామ లక్ష్మయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఇకపై శుక్రవారానికి మార్పు

**-ప్రతి సమస్య పరిష్కరించే దిశగా కూటమి అడుగులు**
**-టీడీపీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి**



మంత్రాలయం, ఏప్రిల్ 25,(శ్రీచక్ర) :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ లు ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ ను ఎమ్మెల్యేలు, ఇంచార్జ్ ల అభ్యర్ధన మేరకు శుక్రవారానికి మార్చడం జరిగిందని టిడిపి ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో ప్రజలు మరియు నాయకులు,కార్యకర్తల వినతులను ఆయన స్వీకరించారు. గత ప్రభుత్వం చేసిన రెవిన్యూ సమస్యల వల్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీలైనంత త్వరగా రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే మిగతా కార్యాలయాల్లో ఉన్న ఇబ్బందులను ఫోన్ ద్వారా పరిష్కరించారు. పరిష్కరించిన సంఖ్య తదుపరి వారం నివేదికను టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలిచేస్తామని టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర తెలిపారు.

# ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీఓ లకు సన్మానం..



వెల్దుర్తి ఏప్రిల్ 25 (శ్రీ చక్ర) : మండల కేంద్రమైన వెల్దుర్తి ఎంపీడీఓ కార్యాలయం నందు శుక్రవారం మండల అభివృద్ధి అధికారిని సుహాసినమ్మకు, డిప్యూటీ ఎంపీడీఓ కిషోర్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం గ్రేడ్ 5 సెకరెటరీలు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది కలిసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ అందరి సహకారంతోనే మాకు అవార్డు గ్రహీతలుగా మీ ముందున్నామన్నారు. మీ అందరూ కలిసి పని చేస్తేనే నాకు మంచి పేరు వచ్చేది అని అన్నారు. మీ అందరితో పని చేయించినందుకు జిల్లా ఉన్నతాధికారులు మమ్ములను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. ఈవో ఆర్ డి నుండి డిప్యూటీ ఎంపీడీవో గా పేరు మార్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది గ్రేడ్ పై సెక్రెటరీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ఉగ్రవాదులు దాడులకు నిరసన





రామచంద్రపురం, ఏప్రిల్ 25 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలోజమ్మూ అండ్ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని నిరసిస్తూ రామచంద్రపురం జేఏసీ అధ్యక్షతన జామియా మసీదు ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం నమాజ్ పూర్తయిన అనంతరం ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి అమాయకుల రక్తంతో జీవించే ఉగ్రత నశించాలని, శాంతి వికసించాలని నినాదాలు చేశారు. ఉగ్రవాదులు చేసిన దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కలగాలని ఐదు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం జేఏసీ అధ్యక్షుడు అబ్దుల్ అహ్మద్, ఫరీద్ అహ్మద్ లు మాట్లాడుతూ ఈ దాడిలో పర్యాటకులను రక్షించే ప్రయత్నంలో సయ్యద్ హుస్సేన్ ప్రాణత్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జామియా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ కరీం, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యల ముస్లింలు పాల్గొన్నారు.

## టెన్త్ లో చరిత్ర సృష్టించిన నేహాంజనికి పావన్ కళ్యాణ్ సత్కారం

**కాజులూరు మండలం దేగల పేట ఆణిముత్యం.**

**600/600 మార్కులు సాధించి చరిత్ర సృష్టి..**

**మండల ప్రజలు ఆనందం హర్షం వ్యక్తం.**



కాజులూరు, ఏప్రిల్ 25( శ్రీచక్ర) రాష్ట్రంలో నూటికి నూరు శాతం మార్కులు సాధించి తొలిసారి చరిత్ర సృష్టించిన నేహాంజనిని జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించి ఆయన చేతులు మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నేహాంజనిను మనస్ఫూర్తిగా అభినందించి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.గత బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం 600/600 మార్కులు సాధించి రాష్ట్రం లోనే తొలి సారి చరిత్ర సృష్టించిన యాళ్ళ నేహాంజని స్వస్థలం కాజులూరు శెలపాక గ్రామ పంచాయతీకి చెందిన దేగలపేట గ్రామం కాగా వీరు జిల్లా కేంద్రమైన కాకినాడ సిటీ లో స్థిరపడ్డారు . దీంతో యాళ్ళ నేహాంజనిని తండ్రి యాళ్ళ శ్రీనువాసరావు శుక్రవారం డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ కు పరిచయం చేయడం దీంతో ఆయన స్పందించి నేహాంజనిని అభినందనలతో ముంచెత్తారు.ఈసందర్భం పవన్కళ్యాణ్ చేతుల మీదుగా ఘన సత్కారం చేయడం జరిగింది. ఈ ఆణిముత్యం కాజులూరు మండలం మారుమూల గ్రామమైన దేగలపేటకు చెందిన యాళ్ళ భవాని శ్రీనివాసు దంపతుల ద్వితీయ కుమార్తె నేహాంజని రాష్ట్రంలోనే తొలిసారిగా నూటికి నూరు శాతం మార్కులు సాధించడం పట్ల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నలుమూల నుండి ఆమె సాధించి చరిత్ర సృష్టించిన ఘనతకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాజులూరు మండల ప్రజలు అయితే మన కాజులూరు మండలం రాష్ట్ర చరిత్రపుటల్లోకి నేహాంజని కారణంగా ఎక్కిందని ఆనందంతో పాటు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తాడేపల్లిగూడెం నిట్ సమీపంలో రోడ్డు ప్రమాదం.

**ఒకరు మృతి..మరోకరికి తీవ్ర గాయాలు**

తాడేపల్లిగూడెం,నిట్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరోకరికి తీవ్ర గాయాల్యాయి. ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్నారు. కరణం వెంకటేశ్వరరావు (30) సంఘటన స్థలంలోని మృతిచెందగా, నవీన్ అనే యువకుడు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గాయలైన నవీన్ కి చికిత్స నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వెంకటేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియాస్పత్రికి తరలించారు.

# ఆత్మకూరులో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





ఆత్మకూరు ఏప్రిల్ 25. శ్రీ చక్ర.వచ్చేనెల 1వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆత్మకూరు పర్యటన సందర్భంగా అధికారులతో కలిసి ముందస్తుగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు. ఆత్మకూరు బీసీ బాలికల గురుకుల పాఠశాల వద్ద హెలీప్యాడ్, నారంపేట ఎం ఎస్ ఎం ఈ పార్క్ వద్ద హెలిపాడ్ స్థలాలను, కార్యక్రమ ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. నారంపేట వద్ద పైలాన్ ఆవిష్కరణ ఏర్పాట్లపై ఏపీఐఐసీ అధికారులతో మంత్రి చర్చించారు. అనంతరం ముఖ్యమంత్రి పింఛన్లు పంపిణీ చేసే నెల్లూరు పాలెం గిరిజన కాలనీలో మంత్రి పర్యటించారు. స్థానిక రామాలయంలో గిరిజన ప్రజలు, యువతతో మంత్రి మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజా వేదిక ఏర్పాటు కోసం ఆత్మకూరు ఏఎంసీ గ్రౌండ్ ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఆత్మకూరు మెట్ట ప్రాంత యువత ఉజ్వల భవిష్యత్తు కోసం నారంపేట వద్ద ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని మంత్రి చెప్పారు. పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 50 ఎం ఎస్ ఎం ఈ పార్కులను ఆత్మకూరు నుంచి సీఎం ప్రారంభించినట్లు చెప్పారు. నారం పేట ఎం ఎస్ ఎం ఈ పార్క్ వద్ద విద్యుత్, రోడ్లు, తాగునీరు మొదలైన మౌలిక వసతులు కల్పించి పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టేందుకే ముఖ్యమంత్రి ఆత్మకూరులో పర్యటిస్తున్నారన్నారు. ఆత్మకూరులోని గిరిజన కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్వయంగా ఒకటి, రెండు గిరిజనుల నివాసాలకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారని, ఆ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తరపున సీఎం భరోసా కల్పించనున్నారని ఆనం పేర్కొన్నారు. మే 1న మేడే కార్మిక దినోత్సవం పురస్కరించుకొని కార్మికులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమై వారికి శుభాకాంక్షలు తెలుపనున్నారని, కార్మికులతో మమేకమై వారి సమస్యలను ముఖ్యమంత్రి తెలుసుకుంటారన్నారు. ఆత్మకూరు ఏఎంసీ గ్రౌండ్లో నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి ముఖ్యమంత్రి పరిష్కారం చూపనున్నారని చెప్పారు. టిడిపి కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతంపై ఒక గంటపాటు సుమారు 300 నుంచి 400 మంది కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకుంటారని, ముఖ్యమంత్రి సలహాల మేరకు తెలుగుదేశం పార్టీకి ఆత్మకూరును కంచుకోటగా నిలిపేందుకు కృషి చేస్తాం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సీఎం కార్యక్రమం పూర్తి వివరాలు త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రకటిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, ఏపీఐఐసీ జడ్ ఎం శివకుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డీఎస్పీ వేణుగోపాల్, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి...,

**తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ వెల్లడి...,**



కోట ఏప్రిల్ 25 (శ్రీచక్ర ): టిడిపి ప్రభుత్వ హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి జరిగిందని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని స్థానిక మత్స్యశాఖ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు భరోసా క్రింద కోట మండలంలో 251 మంది మత్స్యకార కుటుంబాలకు 50 లక్షల ఇరవై వేల రూపాయలను నేడు శ్రీకాకుళంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మత్స్యకారులకు సముద్రంలోకి వెళ్లకుండా వేట నిషేధం సమయంలో మత్స్యకారుల యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితి కొరకు 20వేల రూపాయలు చొప్పున అందజేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం అందిస్తున్న 10 వేల రూపాయల నుండి 20వేలుకు పెంచి అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఎదుర్కొంటున్నా సరే మత్స్యకారులకు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు మత్స్యకారులకు భరోసా క్రింద 20 వేల రూపాయలను అందజేస్తున్నామన్నారు. మత్స్యకారులు అందరూ నారా చంద్రబాబునాయుడు కు రుణపడి ఉండాలన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా పెన్షన్లు,మెగా డీఎస్సీ,దీప దీపం పథకం కింద మూడు సిలిండర్లు,అంతేకాకుండా విద్యార్థుల కొరకు కళాశాలలు, పాఠశాలలు ప్రారంభం అయ్యే దశలో విద్య దీవెన పథకంను కూడా అందజేస్తున్నట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ప్రతి హామీని నెరవేర్చడానికి అన్ని కార్యక్రమాలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,మత్స్యశాఖ అధికారి రెడ్డి నాయక్,ఎంపీటీసీలు దారా.సురేష్,షేక్. సంసుద్దీన్,వెంకన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్,టిడిపి సీనియర్ నాయకులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి,అక్బర్ బాషా లు ఉన్నారు.

## తక్కువ ధరకే కేజీ బంగారం ఇప్పిస్తానంటూ టోకరా


**రూ.48.50 లక్షలతో నిందితుడు పరార్**

**కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు**

**నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ**

**సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయిని గుర్తించిన పోలీసులు**

**ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**





కర్నూలు, ఏప్రిల్ 25 (శ్రీచక్ర): తక్కువ ధరకే కేజీ బంగారాన్ని ఇప్పించి అధిక లాభానికి అదే బంగారాన్ని అమ్మి సొమ్ము చేయిస్తానని నమ్మించి డబ్బుతో పరారైన నిందితున్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ గారు తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం కర్నూల్ డిఎస్పి గారు డిఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, విజయనగర్ కాలనీకి చెందిన రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డిఅనే వ్యక్తి హైదరాబాద్ లోని సనత్ నగర్ లో నివాసం ఉంటున్న సంతోషమ్మను కలిసి తనకు రూ.60 లక్షలు ఇస్తే కేజీ బంగారాన్ని కొనిపెట్టి, అదే బంగారాన్ని రూ.30 లక్షల లాభంతో రూ.90 లక్షలకు అమ్మి పెడతానని హామీ ఇచ్చాడన్నారు. అతని మాటలు నమ్మిన సంతోషమ్మ ఆశ పడి కొద్ది రోజుల క్రితం తన భర్త సొంత ఇంటిని అమ్మగా వచ్చిన రూ. 48.50 లక్షలను ఏప్రిల్ 19 వ తేదిన నిందితునికి ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఒప్పందం ప్రకారం నిందితుడు నగేష్ తాను తెచ్చుకున్న అద్దె కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి కర్నూలు వచ్చారు. సంతోషమ్మ దంపతులను ఎక్కించుకొని కర్నూలు నగరంలోని సాయిబాబా ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ వారిని అక్కడ వేచి ఉండమని చెప్పి వారు తెచ్చిన రూ.48.50 లక్షల డబ్బుతో కూడిన బ్యాగుతో కారులో పరారయ్యాడు. అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు సంతోషమ్మ తన భర్తతో కలిసి ఏప్రిల్ 21 వ తేదీ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో అతీ.ఊసీ:95/2025 జ/బ 318(4) ఃబొ కింద నమోదు చేశారు. ఈ మేరకు సీఐ జీవి నాగరాజారావు కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది రవి , మహేంద్ర తో కలిసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయి ని హైదరాబాదు సిటిలో అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.45.91 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తామని చెప్పినా, ఇతర కారణాల వల్ల అధిక లాభం చేకూరుస్తామని చెప్పినా నమ్మి మోసపోవద్దని ఎవరైనా అనుమానితులు ఉంటే దయచేసి పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, కర్నూలు టు టౌన్ ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుళ్ళు రవి కుమార్, మహేంద్ర, రంగముని , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మీ గిరిజన కాలనీకి సీఎం గారు వస్తున్నారు... ఆనం వెల్లడి

**సమస్యలను పరిష్కరిస్తారు నెల్లూరు పాలెం గిరిజనులతో మమేకమైన మంత్రి ఆనంమీ పిల్లలను చదివించండి.**




ఆత్మకూరు ఏప్రిల్ 25. శ్రీ చక్ర.మీ గిరిజన కాలనీకి మే 1వ తేదీన స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు విచ్చేస్తున్నారని, మీ సమస్యలను తెలుసుకుని ఆయన పరిష్కరిస్తారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. శుక్రవారం సాయంత్రం ఆత్మకూరులో సీఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి విచ్చేయనున్న నెల్లూరు పాలెం గిరిజన కాలనీని మంత్రి సందర్శించారు. స్థానిక రామాలయంలో గిరిజనులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకున్నారు.గా లు తమ పిల్లలను చదివించాలన్నారు. యువతతో ప్రత్యేకంగా మాట్లాడి స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గిరిజనులు తమకు ఇల్లు సరిగా లేవని, వర్షం వస్తే ఉరుస్తున్నాయని మంత్రికి చెప్పారు. 32 మందికి గృహాలు అవసరమని గుర్తించామని తెలపగా స్పందించిన మంత్రి ఇల్లు లేని 32 మందికి స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి నివేశ స్థలాలకు మంజూరు పత్రాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు అధికారులు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే రామాలయంలో ధూప దీప నైవేద్యాలకు 10,000 మంజూరు చేస్తామని మంత్రి చెప్పారు. గతంలో 5 వేలు ఇచ్చారని,ముఖ్యమంత్రి 10 వేలకు పెంచారన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మీ కాలనీలో పర్యటించి ఒకటి, రెండు కుటుంబాలకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందిస్తారని, మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తరపున భరోసా కల్పిస్తారని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు.

## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు

**-- స్వర్ణ పల్లకిలో మృతిక బృందావనం**

మంత్రాలయం, మార్చి 26,(శ్రీచక్ర ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శుక్రవారం ద్వాదశి పూజలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ముందుగా గ్రామ దేవత మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభి షేకం, ఉత్సవ రాయల పాద పూజ, కనక మహా పూజ, సుప్రభాత సేవ, తులసి అర్చన నిత్య నిర్మల్య అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మూల బృందావనాన్నికి స్వర్ణ కవచ అలంకరణలో సుందరంగా అలంకరించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. స్వర్ణ పల్లకిలో మృతిక బృందావనాన్ని ఉంచి మఠం ప్రాకారం లో ఊరేగించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకుని, మూల రామ దేవతల పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ ప్రహ్లాద రాయలను గజ, కొయ్య, వెండి, బంగారు, నవరత్న రథోత్స వాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలకు ఉయ్యాల సేవ చేసి మహా మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు రథోత్సవాల్లో పాల్గొన్నారు.



# వంశీ ఇంకెన్నాళ్లు...



విజయవాడ, ఏప్రిల్ 25,గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులు అవుతుంది. అయినా ఆయన ఇంకా జైలులోనే మగ్గుతున్నారు. కేసుల మీద కేసులు ఆయనపై వరస పెట్టి పెడుతున్నారు. అందుకోసమే బెజవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వల్లభనేని వంశీని టీడీపీ కార్యాలయంలో ఉన్న సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో వల్లభనేని వంశీని ఈ ఏడాది ఫిబ్రవరి 13న అరెస్ట్ చేశారు. అంటే నేటికి వల్లభనేని వంశీ అరెస్టయి దాదాపు డెబ్భయి రోజులవుతుంది. కొన్ని కేసుల్లో బెయిల్ వస్తున్నా మరికొన్ని కేసుల్లో మాత్రం బెయిల్ లభించడం లేదు. అందుకే ఆయన విజయవాడ జిల్లా జైలులోనే మగ్గిపోతున్నారు.. గన్నవరం పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు కేసుల్లో పీటీ వారెంట్లు జారీ అయ్యాయి. వారెంట్లపై నేడు విచారణ చేపట్టనున్న న్యాయస్థానం నిర్ణయాన్ని వెలువరించనుంది. కేవలం సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులతో పాటు గన్నవరం నియోజకవర్గంలో ఇసుక, గ్రావెల్స్ అక్రమ తవ్వకాలపై కూడా కేసులు నమోదయ్యాయి. అదే సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయంపై జరిగిన దాడి కేసులోనూ వల్లభనేని వంశీ నిందితుడిగా ఉన్నారు. వీటికి తోడు భూ కబ్జాల ఆరోపణలపై కూడా వంశీపై అనేక కేసులు నమోదు కావడంతో ఒక దాంట్లో బెయిల్ వస్తే మరొక కేసు మెడకు చుట్టుకుంటుంది. ఫిబ్రవరి 13న... వైసీపీ అధికారంలో ఉండగా వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరుపై ఆగ్రహంగా ఉన్న కూటమి ప్రభుత్వం వల్లభనేని వంశీని అరెస్ట్ చేస్తుందని ముందే తెలిసినప్పటికీ ఇలా వరస కేసులు వచ్చిపడతాయని ఊహించలేదు. సోషల్ మీడియాలో టీడీపీ క్యాడర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుండటంతో ఇక ఫిబ్రవరి 13న పకడ్బందీగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గన్నవరం నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అక్కడే మకాం వేశారు. అయితే పోలీసులు మాత్రం అన్నికోణాల్లో ఆలోచించి వరస కేసులు నమోదవుతుండటంతో ఇప్పట్లో వల్లభనేని వంశీ బయటకు వచ్చే అవకాశం కనిపించడం లేదు. తాను వేసిన సింగిల్ బ్యారక్ కాదని, అందరిలోనూ కలిపి ఉంచాలని, బయట నుంచి ఆహారాన్ని తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని వల్లభనేని వంశీ గతంలో న్యాయస్థానాన్నిఆశ్రయించారు. అదే సమయంలో మిగిలిన ఖైదీలతో పాటు తనను ఉంచాలని కూడా కోరారు. తనకు ప్రాణభయం ఉందని కూడా వల్లభనేని వంశీ చెప్పారు. అయితే వరసగా కేసులు నమోదవుతుండటం, ఒక కేసులో బెయిల్ వచ్చినా మరొక కేసులో అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్నీ సిద్ధం చేస్తున్నారు. అందుకే వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చేందుకు ఛాన్స్ లేదు. ఇంకా బెజవాడలోని మండుటెండలకు మరికొద్ది కాలం జైలులోనే ఉండి పోవాల్సి పరిస్థితులు ఉన్నాయంటున్నారు.గత ఏడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఘోరంగా పరాజయం పాలైన వైసీపీని చాలా మంది వదిలేశారు. కీలక రెడ్డి నాయకుల నుంచి అనేక మంది బీసీల వరకు.. కూడా పార్టీకి దూరమయ్యారు. ఈ క్రమంలో ఇప్పుడు కీలకమైన కార్యకర్తల వంతు వచ్చింది. ఏ పార్టీకైనా.. నాయకులతోపాటు.. కార్యకర్తలు చాలా కీలకం. నాయకులు జంప్ చేస్తారు..కానీ.. కార్యకర్తలు మాత్రం ఎంతో కొంత అంకిత భావంతో పార్టీలను అంటిపెట్టుకుని ఉంటారు. ఎన్నికల సమయంలోనూ..వారే కీలకం.ఈ విషయాన్ని గుర్తించే.. దాదాపు అన్ని పార్టీలూ..కార్యకర్తలే తమకు బలమని.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తామని చెబుతాయి. కార్యకర్తల సెంట్రిక్‌గా అనేక కార్యక్రమాలు కూడా చేపడతాయి. అయితే.. వైసీపీ విషయానికి వస్తే.. కార్యకర్తలనను పక్కన పెట్టిన విషయం తెలిసిందే. గత వైసీపీ హయాంలో వలంటీర్లే సర్వస్వంగా అప్పట్లో సీఎం జగన్ వ్యవహరించారు. ఇది పార్టీకి మేలు చేయకపోగా.. ఓడించేసింది. తద్వారా.. పార్టీ నామరూపాలు లేకుండా పోయిందన్న చర్చ ఉంది.ఇంత పరాభవం తర్వాత.. ఒకటి రెండు సార్లు.. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తున్నానని జగన్ చెప్పుకొచ్చా రు. కానీ.. నెలలు గడిచిపోతున్నా.. ఆయన కార్యకర్తల విషయంలో ఎలాంటి నిర్ణయాలూ తీసుకోవడం లేదు. గుర్తింపు అంతకన్నా లేదు. పైగా.. టీడీపీ సహా కూటమి నాయకులు.. కార్యకర్తలపై పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నారు. ఇదే జరిగితే.. జైలుకు వెళ్తోంది.. కార్యకర్తలు, నాయకులే. కనీసం వారిని పరామర్శించడంలోనూ.. న్యాయపరంగా రక్షణ కల్పించడంలోనూ..వైసీపీ అధినేత విఫలమవుతున్నారు.ఆయా విషయాలను గమనిస్తున్న వైసీపీ కార్యకర్తలు.. ఇప్పుడు ప్లేట్ మార్చేస్తున్నారు. టీడీపీ కానీ.. జనసేన కానీ..కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వారు గుర్తించారు. సీఎం చంద్రబాబు సైతం..తన ప్రొటోకాల్ ను పక్కన పెట్టి మరీ.. కార్యకర్తలు, నాయకుల ఇళ్లకు వెళ్లి కష్టాల్లో ఉంటున్నవారిని ఆదుకునే ప్రయత్నం చేస్తున్నారు. భరోసా కల్పిస్తున్నారు. ఈ పరిణామాలతో వవైసీపీలో అలజడి రరేగింది. ఇంకా పార్టీని నమ్ముకుని ఇక్కడే ఉంటే కష్టమనిభావిస్తున్న వారు.. జెండా మార్చేసేందుకు రెడీ అయ్యారు. గుంటూరు, కృష్ణా, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక మంది కార్యకర్తలు.. గత రెండు రోజుల్లోనే టీడీపీ, జనసేనల బాటపట్టడం గమనార్హం

# జాతీయ ప్రాజెక్టుగా రాజధాని..?


విజయవాడ, ఏప్రిల్ 26, నవ్యాంధ్ర రాజధాని అమరావతిని.. ఇప్పటి వరకు ఊహిస్తున్న దానికి భిన్నంగా.. మరింత డెవలప్ చేసేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి సర్కారు ప్రయత్నాలుచేస్తోంది. దీనిలో భాగంగా.. రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో ప్రధాన జాతీయ రహదారులతో రాజదానిని అనుసంధానించే ప్రక్రియకు సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. ఇది పూర్తయితే.. అమరావతి.. అందరిదీ అనే భావనను మరింత పెంచి.. దీనిని పొరుగు రాష్ట్రాలకు కూడా చేరువ చేయనున్నారు. ప్రపంచ దేశాల నుంచి పెట్టుబడులు పెట్టేవారిని ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తోంది. అంతర్జాతీయ విమానాశ్రయం అమరావతిలోనే ఉండేలా చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి మరో 30-40 వేల ఎకరాల భూమిని సేకరించే దిశగా అడుగులు వేసింది. ఇది పూర్తయ్యేందుకు రెండేళ్ళ గరిష్ఠ సమయాన్ని నిర్దేశించుకుంది. ఇక, ఈ క్రమంలోనే రహదారుల విస్తరణకు కూడా.. కీలక నిర్ణయాలు తీసుకుంది. దీనిలో భాగంగా.. చెన్నై-కోల్‌కతా-హైదరాబాద్‌లతో రాజధానిని అనుసంధానించే జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. 2015-19 మధ్యే దీనికి సంబంధించిన కార్యాచరణ రూపొందించినా.. వివిధ కారణాలతో ముందుకు సాగలేదు. కానీ.. ఇప్పుడు దీనిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తద్వారా.. రాజధానిని దేశవ్యాప్తంగా.. అన్ని ప్రాంతాలకు అనుసంధానించాలని నిర్ణయించింది. దీనిలో కీలకమైన మూడు రహదారులపై మాస్టర్ ప్లాన్‌రెడీ చేసుకుంది. ఎలివేటెడ్ కారిడార్-5, ఎలివేటెడ్ కారిడార్-13, నేషనల్ హైవే ? 13లను నిర్మించి..వాటి ద్వారా హైదరాబాద్, చెన్నై, కోలకత వంటి నగరాలకు అమరావతిని కలుపుతారు.. తద్వారా..



దేశవ్యాప్తంగా రహదారి కనెక్టివిటీ మెరుగుపడుతుంది. పలువురుపెట్టుబడి దారులు.. కూడా..ఈ మార్గాలపై ఇటీవల సీఎం చంద్రబాబుతో చర్చించారు.దీంతో ఈ విషయంపై తాజాగా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.అదేసమయంలో కేంద్రానికి కూడా సమాచారం పంపించి.. ఆయారహదారుల నిర్మాణంపై క్లారిటీతీసుకుంటారు. దీంతో అమరావతి రాజధానిని జాతీయ ప్రాజెక్టుగా మరింత తీర్చిదిద్దాలని చంద్రబాబు భావిస్తున్నారు.పటేల్ తరహాలోఅమరావతిలో 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతిలోని నీరుకొండపై 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. విగ్రహ బేస్‌లో ఎన్టీఆర్ జీవితం, కళాకృతులు, మినీ థియేటర్ తదితరాలు ఉండనున్నాయి. డీపీఆర్ తయారీకి కన్సల్‌టెంట్ కోసం టెండర్లు ఆహ్వానించారు. నందమూరి తారకరామారావు భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు రోజుల కిందట మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి గుజరాత్ పర్యటనలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించి వచ్చారు. ప్రాథమిక అంచనాల మేరకు 600 అడుగుల ఎత్తులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇందులో నీరుకొండ ఎత్తు 300 అడుగులు ఉంటుంది. దీని మీద 100 అడుగుల ఎత్తులో బేస్‌ను నిర్మిస్తారు. ఈ బేస్‌లోనే ఎన్టీఆర్ మెమోరియల్ హాల్, ఎన్టీఆర్ మ్యూజియం, ఎన్టీఆర్ జీవిత చరిత్ర తెలుసుకునేలా కళాఖండాలు, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్ ఉంటాయి. ఈ బేస్ పైన 200 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# క్రియాశీలక రాజకీయాల్లోకి భువనమ్మ..

నెల్లూరు, ఏప్రిల్ 25, ప్రజా నాయకుడు.. లేదా నాయకురాలు.. కావడానికి జెండా పట్టుకునే తిరగాల్సిన అవసరం లేదని.. ఈ దేశంలో అనేక మంది నిరూపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తూ.. ప్రజల మనసుల్లో చోటు దక్కించుకున్నవారు ఎందరో ఉన్నారు. అంత మాత్రాన వారు రాజకీయా ల్లో పాల్గొని పోటీ చేయాల్సిన అవసరం ఉండదు. ఇలాంటి వారిలో నర్మదాబచావో(నర్మదా నదిని రక్షించండి) పేరుతో ఉద్యమించిన మేధా పాట్కర్ వంటివారు ఉన్నారు.ఇప్పుడు అలానే అప్రకటిత ప్రజానేతగా.. సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వర నిలుస్తున్నారు. ఆమె.. ప్రజలకు చేరువ కావడం.. వారి సమస్యలు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. నారా వారి సొంత నియోజకవర్గం కుప్పంలో ఎక్కువగా పర్యటిస్తున్నారు. నెలకు మూడు నుంచి నాలుగురోజుల పాటు అక్కడే ఉంటున్నారు. ఇక్కడ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నారు. సాయం చేస్తున్నారు. అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నారు.అంతేకాదు.. ఒక్కకుప్పమే అయితే.. భువనేశ్వరి గురించి.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం ఉండదు. ఎన్టీఆర్ జిల్లా నుంచి ఖమ్మం వరకు కూడా.. ఆమె తన ప్రజా ప్రస్థానాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. కృష్ణాజి ల్లాలోని తన తండ్రి గ్రామం నిమ్మకూరులో పెద్ద ఎత్తున పాఠశాలను నిర్మిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పేద విద్యార్థులను ఎంపిక చేసి.. వారికి స్కాలర్ షిప్పులు అందిస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్టును మరింత బలోపే తం చేసి.. పేదలకు, సమాజంలో అణగారిన వర్గాలకు ఆసరా చూపిస్తున్నారు.ఇదంతా స్వచ్ఛంద సేవే కదా.. ప్రజానేత ఎలా అవుతారన్న ప్రశ్నలు సహజం. అయితే.. కేవలం స్వచ్ఛం ద సేవకు మాత్రమే భువనేశ్వరి పరిమితం కాలేదు. అవసరానికి తగిన విధంగా రాజకీయ అవతారం కూడా ఎత్తుతున్నారు. గత ఎన్నికల్లో ఊరూ వాడా ప్రచారం చేశారు. ఇప్పుడు కూడా.. పీ4 పథకంపై ఆమె అంతర్గతంగా పారిశ్రామిక వేత్తలతో చర్చిస్తున్నారు. వీరిలో మహిళా పారిశ్రామికవేత్తలను ఒప్పించే పనిలో ఉన్నారు. తద్వారా.. చంద్రబాబు ఆశయాలకు దన్నుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారు. సో.. భువనేశ్వరి రాజకీయ నేత కాకపోవచ్చు.. కానీ, అప్రకటిత ప్రజానేతగా మాత్రం గుర్తింపు పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఇటీవల కుప్పం డిగ్రీ కాలేజీలో భువనేశ్వరి ముఖాముఖిలో



పాల్గొన్నారు. డ్రగ్స్, గంజాయి యువతను నాశనం చేస్తోందన్నారు. “వారి స్వలాభం కోసం చాలా మంది మిమ్మల్ని టెంప్ట్ చేస్తారు. చాలా జాగ్రత్తగా ఉండాలి. రోల్ మోడల్ పెట్టుకోవాలి” అని విద్యార్థులకు సూచించారు. ప్రతి పురుషుని సక్సెస్ మహిళతోనే ముడి పడి ఉంటుందన్నారు. “కాలేజ్ డేస్ గుర్తుకు వస్తున్నాయి. ఆషామాషీగా వెళ్లి మీరందరూ చేసేదే నేను కూడా కాలేజ్‌లో చేసేదాన్ని. మిమ్మల్ని చూసి గర్వంగా ఉంది. ఫ్యూచర్ ఆఫ్ ఇండియా అవర్ ఆంధ్రప్రదేశ్ లీడర్ ప్రతి ఒక్కరిలో ఉంటుంది. మీ హక్కుకోసం నడవాలి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీకోసం సంపాదిస్తున్నారు. అది ఈజీ కాదు. హార్డ్ వర్క్. ఏదీ ఫ్రీగా రాదు. కష్టంతోనే వస్తుంది. బాలికలకు పట్టుదల, ధైర్యం, మీమీద నమ్మకం ఉండాలి. పెళ్లి అయ్యేదాకా ఒకటి, తర్వాత మరొకటి. రాజకీయాల్లో బిజినెస్‌లో నన్ను నేను లాక్కుని ముందుకు వెళ్ళాను. మన ధైర్యం మనకుండాలి” అని వెల్లడించారు.ముందు నందమూరి కుమార్తెను.. బాబు భార్య సెకండ్. ఒక మహిళగా నేనేమిటి అనేది నాకు తెలుసు. మనందరిలోనూ ఆ శక్తి ఉంది. ఫోకస్ పనిలోపెడితే ముందుకు వెళ్ళచ్చు. హౌస్ వైఫ్ ఉన్నప్పుడు హెరిటేజ్ చూసుకోమన్నారు. నాకే ఏమీ తెలియదు. ఎండీగా బాధ్యతలు ఇచ్చారు. అందరినీ ఒకటే అనుకున్నాను. జీవితాలు బాగుంటాయి. హార్డ్ వర్క్ మీద నమ్మకం పెట్టాలి. నాన్నకంటే గొప్పవాడివి కావాలి. చేయకపోతే నీ ఫ్యూచర్ ఆగుతుంది అని నా కుమారునికి చెప్పా. మీ భవిష్యత్తు నీ చేతిలో ఉంది. ఎవరూ రారు. బద్ధకం ఉంటే జీవితంలో ఎదగలేరు. మీరే ఫ్యూచర్ లీడర్స్, ఏ రంగంలోనైనా. డిసిప్లిన్ ముఖ్యం. నాకు డిసిప్లిన్ ఎక్కువ. స్ట్రిక్ట్ నెస్ లేకపోతే నేను ముందుకు వెళ్లలేను. ఉద్యోగాలకు, ఆర్గనైజేషన్ టీమ్ వర్క్ ఉండాలి. అందరూ మనమే అంటేనే భవిష్యత్తు. సంతోషంగా కార్యక్రమం చేపట్టాలి. జీవితంలో టీచర్స్‌ను మరచిపోవద్దు. రెస్పెక్ట్ ఇవ్వాలి వారికి. అందరిలో ఉంటాయి తప్పులు. ఒక వేలు చూపిస్తే 4 వేళ్ళు మనల్ని చూపిస్తాయి. ఇవన్నీ ఎదుర్కొన్నాను నేను. వ్యాపారం, ఉద్యోగం అన్నింటిలోనూ ఆడపిల్ల దేనిలోనూ తక్కువకాదు. నా జీవితంలో చూస్తున్నాను. సోషల్ మీడియా, యూ ట్యూబ్ మిమ్మల్ని మీ కుటుంబం నుంచి దూరం చేస్తుంది. కుటుంబానికి ఇంపార్టెన్స్ ఇవ్వండి. ఫోన్లు, సోషల్ మీడియా కుటుంబాలకు దూరం అవుతున్నారు” అని తెలిపారు.

# ఏపీపీఎస్సీఎస్సీలో 18 నోటిఫికేషన్లు

విజయవాడ, ఏప్రిల్ 25, ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీలో ఉద్యోగ నియామక ప్రక్రియలో వేగం పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష తేదీలు ఖరారయ్యాయి. మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదలైంది.ఎస్సీ వర్గీకరణ అంశం కొలిక్కి రావడంతో ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్న నోటి ఫికేషన్ల విడుదలకు ఏపీపీఎస్సీ సిద్ధమైంది. ఈ ఏడాది జనవరిలోనే నోటిఫికేషన్లు జారీ చేయాలని భావించినా ఎస్సీ వర్గీకరణ కార్యరూపం దాల్చక పోవడంతో నోటిఫికేషన్లు ఆలస్యమయ్యాయి.ఏపీ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 866 పోస్టుల భర్తీకి సంబంధించి 18 నోటిఫికేషన్లు ఏపీపీఎస్సీలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో అటవీ శాఖకు సంబంధించి 814 పోస్టులున్నాయి.ఎస్సీ వర్గీకరణకు తగ్గట్లు అన్ని శాఖల్లో రోస్టర్ పాయింట్లు ఖరారు చేయాల్సి ఉంది. ఈ కసరత్తు పూర్తవగానే ఏపీపీఎస్సీ నోటి ఫికేషన్ల జారీ చేయాలని భావిస్తోంది.శాఖల వారీగా భర్తీ చేయనున్న ఉద్యోగాలుఅటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్ పోస్టులు 100 ఉన్నాయి. వీటిలో 30 పోస్టులు క్యారీ పార్వర్డ్ పోస్టులుగా ఉ?నాయి.అటవీ శాఖలో బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ ఆఫీసర్ పోస్టులు 691 ఉన్నాయి. వీటిలో 141 క్యారీ ఫార్వర్డ్ పోస్టులు ఉన్నాయి.డ్రాఫ్ట్స్ మెన్ గ్రేడ్-2 టెక్నికల్ అసిస్టెంట్: పోస్టులు 13 ఉన్నాయి.వ్యవసాయ శాఖలో అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు 10, దేవాదాయ శాఖలో ఈవో పోస్టులు 7, జిల్లా సైనిక సంక్షేమ అధికారుల పోస్టులు 7, ఇంటర్మీడియట్ విద్యలో లైబ్రేరియన్ పోస్టులు 2, ఉద్యానశాకలో హార్టికల్చర్ పోస్టులు 2, మత్స్య శాఖలో అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు 2, భూగర్భ జలశాకలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు 2, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ క్యాటగిరీ 2 పోస్టులు 2, మునిసిపల్ శాఖలో సీనియర్ అకౌంటెంట్ పోస్టులు 11, టైపిస్ట్ పోస్టులు 1, అసిస్టెంట్? మోటర్ వెహికల్ పోస్టులు 1 ఉన్నాయి. వీటితో పాటు పలు క్యారీ ఫార్వార్డ్ పోస్టులు ఉన్నాయి.

# అమల్లోకి ఇంటర్ బోర్డులో సంస్కరణలు

గుంటూరు, ఏప్రిల్ 25,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యలో పలు సంస్కరణలు తీసుకువస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ఐదు సబ్జెక్టులకు బదులు ఆరు సబ్జెక్టులను ఎంచుకోవల్సి ఉంటుంది. అయితే విద్యార్థులు ఎంపిక చేసుకున్న ఆరో సబ్జెక్టులో ఉత్తీర్ణత తప్పనిసరి కాదని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో తీసుకువచ్చిన అనేక సంస్కరణలపై సందేహాలు వ్యక్తమవుతుండటంతో బోర్డు ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. ఫస్ట్ ఇయర్‌లో పార్ట్ 1 కింద ఇంగ్లిస్ సబ్జెక్టు ఉంటుంది. పార్ట్ 2 కింద తెలుగు, సంస్కృతం, అరబిక్ ఇలా భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు సబ్జెక్టులు కూడా ఉంటాయి.పార్ట్ 3లో గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి ఎంపీసీ గ్రూపు ఎంపిక చేసుకుంటే గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం గ్రూపు సబ్జెక్టులు ఉంటాయి. అయితే విద్యార్థి ఎంపీసీ గ్రూపు తీసుకొని గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఇంగ్లిష్, తెలుగు చదువుతూ ఆరో సబ్జెక్టుగా జీవశాస్త్రం తీసుకున్నాడనుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఉండదన్నమాట. అంతేకాకుండా ఆరో సబ్జెక్టులో ఫెయిల్ అయినా ఐదు సబ్జెక్టులు పాసైనట్లు మెమో ఇస్తారు. ఒకవేళ ఆరో సబ్జెక్టులోనూ పాసైతే ప్రత్యేకంగా మరో మెమో జారీ చేస్తారు.కానీ పార్ట్2లో తెలుగు, సంస్కృతం, అరబిక్‌లాంటి భాష సబ్జెక్టులతోపాటు గ్రూపు ఆప్షనల్ సబ్జెక్టులు కలిపి మొత్తం 24 వరకు ఉంటాయి. వీటిల్లో ఏ సబ్జెక్టునైనా విద్యార్థి ఎంపిక చేసుకోవచ్చు. ఉదాహరణకు ఎంపీసీ విద్యార్థి గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్ల భాష సబ్జెక్టుతోపాటు జీవశాస్త్రాన్ని ఎంపిక చేసుకుంటే జీవశాస్త్రంలో తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఈ ఐదు సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత తప్పనిసరన్నమాట. వీళ్లు జేఈఈతోపాటు నీట్ పరీక్ష కూడా రాసుకోవచ్చు. ఒకే కోర్సులో ఇంజినీరింగ్, ఎంబీబీఎస్ చదివేందుకు అర్హత లభిస్తుంది. ఈ మేరకు ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను ప్రవేశ పెట్టడంతోపాటు ప్రశ్నపత్రాల విధానాన్ని మార్పు చేశారు. గతంలోలానే ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులు ఉంటాయి. వీటిల్లో పార్ట్ 2లో ఎంపిక చేసిన సబ్జెక్టును చదువుకోవచ్చు. వీటితోపాటు విద్యార్థి ఆసక్తి మేరకు అదనంగా ఆరో సబ్జెక్టు చదువుకోవడానికి వీలుంటుంది.

# బాబోయ్ ఉచిత ఆర్ టిసి ప్రయాణం పథకం వద్దు

కొడిమ్యాల,ఓ అవ్వా!ఎటుపోతున్న వే సంచులు బాగా పట్టుకుని పోతున్నావు అని అడిగింది లచ్చమ్మ నర్సమ్మను ఎటు లేదవ్వ గా జగిత్యాల లో ఉల్లిగడ్డలు, ఎల్లి పాయలు ఇక్కడికన్నా అగ్గో అత్తున్నాయట గాడికోయ్యి తీసుకొద్దామని పోతున్నా అని చెప్పింది నర్సవ్వ అయ్యో గట్లనా జర్ర ఆగరాదు నేనుకూడా అత్త సంచులు పట్టుకొని అన్నది లచ్చవ్వ ఇద్దరు కలసి బస్టాండ్ కాడి కెళ్ళి నిలవడి బస్ కోసం ఎదురు సూడంగానే వాళ్ళ ఇంటి దగ్గర ఉన్న ఎల్లవ్వ కనిపించింది. ఓ ఎల్లవ్వ నువ్వేటు పోతున్నావే బస్సు కాడికచ్చినవ్ అనంగానే ఎటులేదే మీరు మాట్లాడుకునేది ఇన్నానే నేను గూడ ఉల్లి గడ్డలు కొంకుందామని అచ్చిన అన్నది నీ బస్ ఇంకా అత్తలేదు గీ బస్సు ఎప్పుడు అత్తదో ఏమో అని అటు ఇటు సూడంగానే కట్టె పట్టుకుని అటు ఓ ముసలయ్య అచ్చిండు. అగొ గీ తాతమన రాములు తాత లెక్కనే ఉన్నాడు.ఓ రాములు తాతా ఏడికే పోతున్నావు గీ బస్సు దగ్గరికి అచ్చినవ్ అని అడగంగానే జగితలా పొయ్యత్త బిడ్డా!ఓ రెండు ధోతుల జోడలు కొంకచ్చు కుంటా అని అచ్చిన గాని మమ్మల్ని బస్సు యెడ ఎక్కనిత్తండ్లు మొత్తం ఆడోళ్ళ తోటే నిండి పాయె మేము ఎక్కి నంక నిలువడి నిలవడి సచ్చేంత పనవుతుంది అనగానే ఎల్లవ్వ ఇంకా నయ్యం నీ పని నయ్యముంది ఇప్పుడు, ఇప్పుడు మా ఆడోళ్ళను సూడంగానే బస్సు ఆపకుంటా బుర్రు మని పోతుండ్లు ఆర్టీసీ వాళ్లకు కూడ అర్థమయ్యింది వీళ్లంతా అట్టి పనులకు కూడ బస్సులల్ల తిరుగుతుండ్లని అందుకే గీ ఉచిత పథకం ఏది ఇచ్చిన ప్రజలను మెప్పించే విధంగా ఉండి ప్రజలకు కూడ బాధ్యత కల్పించే విధంగా ఉంటే బాగుంటుంది అని చెప్పు కుంటపోతుంది ఎల్లవ్వ అంతలోనే బస్సు హారన్ వినిపించింది. బస్సు వచ్చి ఆగగానే ఒకళ్ల మీద ఒకళ్ళు పడి బస్సు ఎక్కారు.

# స్పోర్ట్స్ న్యూస్

# ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామంటూ అంగీకరించినట్లే.. పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలపై డానిష్ కనేరియా ఫైర్



పెహల్‌గామ్‌లో ఉగ్రదాడిపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ప్రధాని ఇషాక్ దార్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పర్యాటకులపై దాడి చేసిన ఉగ్రవాదుల్ని 'స్వాతంత్ర్య సమరయోధులు' గా ఆయన అభివర్ణించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తాజాగా స్పందించారు. ఈ మేరకు ఇషాక్ దార్‌పై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. ఉప ప్రధాని వ్యాఖ్యలు ఉగ్రవాదుల్ని ప్రోత్సహిస్తున్నామంటూ అంగీకరించినట్లే అని పేర్కొన్నారు. 'పాకిస్థాన్ ఉప ప్రధాన మంత్రి ఇషాక్ దార్.. ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులు అంటూ సంబోధించారు. ఇది అవమానకరమైనది. అంతేకాదు.. ఉగ్రవాదానికి మేం మద్దతిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించడమే' అని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కనేరియా పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతకు ముందు పాక్ ప్రధానిపై కనేరియా నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఉగ్రవాదులను పెంచిపోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. కశ్మీర్ పెహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని ఎక్స్‌లో తీవ్రంగా ఖండించిన కనేరియా పాక్ ప్రధానిపై నిప్పులు చెరిగారు. 'పెహల్‌గామ్ దాడిలో పాకిస్థాన్ ప్రమేయం లేకుంటే ప్రధాని షెషబాజ్ షరీఫ్ ఎందుకు ఖండించలేదు. ఈ ఘటనపై ఎందుకు మౌనంగా ఉన్నారు. సరిహద్దుల్లో భద్రతా బలగాలను ఎందుకు అప్రమత్తం చేశారు. నిజమేంటో మీకు తెలుసు. ఉగ్రవాదులను మీరు పెంచి పోషిస్తున్నారు' అని అన్నారు.

# కోహ్లీ-రోహిత్ కాస్త తొందరపడ్డారేమో..!

ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అదిరే ప్రదర్శన చేస్తూ దూకుడు ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో కోహ్లీ ఫామ్ విషయానికొస్తే.. ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఛాంపియన్‌గా నిలపాలనే ఏకైక లక్ష్యంతో అతడు ఆడుతున్నట్లుగా కనిపిస్తోంది. ప్రతి మ్యాచ్‌లోనూ గెలుపు కసి అతడిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఓపెనర్ గా బరిలోకి దిగుతోన్న అతడు.. ఇప్పటివరకు ఆడిన 9 మ్యాచుల్లో కోహ్లీ 65.33 సగటుతో 392 పరుగులతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇందులో ఐదు అర్ధ శతకాలు ఉండటం విశేషం. రోహిత్ శర్మ అయితే ఏకంగా తొలి బంతి నుంచే ఎటాకింగ్ గేమ్ ఆడుతుంటాడు. అయితే ఈ ఐపీఎల్ ప్రారంభంలో అతడు అంతగా ఫామ్ చూపించలేకపోయాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గానే బరిలోకి దిగుతున్న అతడు.. ఒక మ్యాచ్‌లో అయితే బెంచ్‌కే పరిమితం అయ్యాడు. తొలి ఆరు మ్యాచుల్లో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత ఒక్కసారిగా ఫామ్ లోకి వచ్చేశాడు. వరుసగా రెండు హాఫ్ సెంచరీలు (76, 70) బాదాడు. తనకిష్టమైన లెగ్‌సైడ్ సిక్స్‌లను అలవోకగా బాదేస్తున్నాడు. ముంబై కూడా ప్లేఆఫ్స్ రేసులో ముందుకొచ్చేసింది. ఇకపై కూడా రోహిత్ తో పాటు ముంబై జట్టులోని అతర ఆటగాళ్లు కూడా అద్భుతంగా రాణిస్తే.. టోర్నీలో ముందుకెళ్లడం పెద్ద కష్టమేమి కాదు. అయితే వాస్తవానికి గతేడాది టీ20 క్రికెట్ లో రోహిత్, కోహ్లీ ఫామ్ లో లేక విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే గతేడాది టీ20 ప్రపంచ కప్‌లోనే మళ్లీ ఫామ్ లోకి వచ్చి టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ గా నిలిచాడు రోహిత్. అలానే అదే టోర్నీ ఫైనల్ లో కీలక ఇన్నింగ్స్ (76 పరుగులు) ఆడి జట్టుకు విజయాన్నందించాడు విరాట్. అయితే ఆ తర్వాత ఈ ఇద్దరు పొట్టి క్రికెటర్ కు రిటైర్మెంట్ ప్రకటించేశారు. కానీ ఇప్పుడు ఐపీఎల్ 2025లో వీరిద్దరి ఫామ్ చూస్తుంటే.. కాస్త తొందరపడ్డారేమోనని క్రికెట్ అభిమానులు, మాజీ క్రికెటర్లు అనుకుంటున్నారు. వారిద్దరూ వచ్చే ఏడాది పొట్టి కప్ బరిలోకి దిగాలని కోరుకుంటున్నారు.



# పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్‌కు ఆహ్వానం.. వివాదంపై వివరణ ఇచ్చిన నీరజ్ చోప్రా



న్యూఢిల్లీ: జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ మెడల్ విజేత నీరజ్ చోప్రాక్లారిటీ ఇచ్చారు. బెంగుళూరులో జరిగే ఈవెంట్‌కు పాకిస్థాన్ జావెల్ త్రోయర్ హర్షద్ నదీమ్‌ను ఆహ్వానించిన ఘటనపై స్పందించారు. కశ్మీర్‌లో ఉగ్రదాడి జరగడానికి ముందు తాను ఆ ఆహ్వానం పంపినట్లు నీరజ్ తెలిపాడు. నీరజ్ చోప్రా క్లాసిక్ జావెలిన్ త్రో ఈవెంట్‌కు రావాలని నదీమ్‌కు ఆహ్వానం పంపారు. కానీ ఆహ్వానం పంపిన రెండు రోజుల వ్యవధిలోనే ఉగ్రవాదులు కశ్మీర్‌లో దాడికి పాల్పడ్డారు. దీంతో నీరజ్ చోప్రాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇక సోషల్ మీడియాలో నీరజ్ ఫ్యామిలీపైన కూడా ట్రోల్స్ మొదలయ్యాయి. ఎన్‌సీ క్లాసిక్ ఈవెంట్ ద్వారా ఉత్తమ అథ్లెట్లను ఇండియాకు తీసుకురావాలన్నదే తన ఉద్దేశం అని, వరల్డ్ క్లాస్ స్పోర్టింగ్ ఈవెంట్‌లను నిర్వహించాలని భావిస్తున్నామని, సోమవారం రోజే అథ్లెట్లకు అందరికీ ఆహ్వానాలు వెళ్లాయని, పెహల్గామ్ దాడికి రెండు రోజుల ముందే ఆహ్వానాలు పంపినట్లు నీరజ్ తన ఎక్స్ అకౌంట్‌లో చెప్పాడు. ఉగ్రదాడి ఘటన తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు.. తమ కుటుంబాన్ని బాధించినట్లు చెప్పాడు. దేశ గౌరవాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన తనకు ఇప్పుడు సమాధానం ఇచ్చుకోవాల్సి వస్తోందని, తన కుటుంబాన్ని టార్గెట్ చేయడం నిరుత్సాహానికి గురి చేస్తున్నదని, మేం చాలా సాధారణ వ్యక్తులమని, మరో విధంగా తమను చిత్రీకరించవద్దు అని నీరజ్ చోప్రా తెలిపాడు. తన గురించి తప్పుడు ప్రచారం చేస్తున్న మీడియాను నీరజ్ తప్పుపట్టాడు. తన మౌనాన్ని అంగీకరంగా భావించరాదు అని, ఒకప్పుడు తన తల్లిని పొగిడిన వాళ్లే ఇప్పుడు విమర్శిస్తున్నారని పేర్కొన్నాడు. దేశం గర్వించే విధంగా, ప్రపంచం గుర్తించే విధంగా మరింత కఠినంగా పనిచేయనున్నట్లు చెప్పారు. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌ను మే 24వ తేదీన బెంగుళూరులో నిర్వహించనున్నారు. అయితే ఆ టోర్నీలో పాల్గొనడం లేదని పాక్ అథ్లెట్ హర్షద్ నదీమ్ స్పష్టం చేశారు. ఏషియన్ చాంపియన్‌షిప్ కోసం శిక్షణా కార్యక్రమంలో పాల్గొనున్నట్లు చెప్పారు. మే 27 నుంచి 31 వరకు జరిగే ఏషియన్ చాంపియన్‌షిప్‌లో నదీమ్ పాల్గొననున్నాడు. దీని కోసం ఆయన మే 22వ తేదీన దక్షిణ కొరియా వెళ్లనున్నాడు.

# సచిన్ కాదు.. నా ఆరాధ్య క్రికెటర్ అతనే: ధోనీ

టీమిండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తన ఆరాధ్య క్రికెటర్ అని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో జియో హాట్‌స్టార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ధోనీ ఈ విషయాన్ని వెల్లడించాడు. తాను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు ఉన్న గొప్ప ఆటగాళ్లలో గవాస్కర్ ఒకరని ధోనీ గుర్తు చేసుకున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ నేపథ్యంలో ఈ వీడియోను అధికారిక బ్రాడ్ కాస్టర్స్.. మరోసారి సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ వీడియోలో ధోనీ.. సునీల్ గవాస్కర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'సునీల్ గవాస్కర్ గొప్ప క్రికెటర్. నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టినప్పుడు ఆ తరం క్రికెటర్లలో బాగా వినిపించే ఆటగాళ్లలో సన్నీ భాయ్ పేరు ఒకటి. మరీ ముఖ్యంగా వెస్టిండీస్ పేస్ బౌలర్లను అతను ఆడిన విధానం తీవ్ర చర్చనీయాంశమైంది. వెస్టిండీస్‌లో ఒకరు.. ఇద్దరూ బౌలర్లను కాదు. జట్టులోని భీకరమైన పేసర్లందరిని గవాస్కర్ సమర్థవంతంగా ఎదుర్కొన్న తీరు అందరికి తెలిసిందే. క్రికెట్‌ను మనం జెంటిల్‌మెన్ గేమ్ అని పిలుస్తాం. కానీ ఈ ఆటలో కొనసాగాలంటే.. అందుకు తగ్గ బలం, ధైర్యం కావాలి.సీఎస్కేకు బిగ్ షాక్.. జట్టుకు స్టార్ ఆటగాడు దూరం!"ఊఖ లబ రాఖీఊ: సీఎస్కేకు బిగ్ షాక్.. జట్టుకు స్టార్ ఆటగాడు దూరం!"అందరిలో కొంత భయం ఉంటుంది. భయం లేకుండా ఎవరం ధైర్యంగా ముందడుగు వేయలేం. గవాస్కర్ ప్రదర్శన కూడా ఇలానే ఉండేది. నేను ఆన్ అండ్ ఆఫ్ ఫీల్డ్‌లో చేసినదానికి గవాస్కర్ సంతోషంగా ఉన్నాడు. నేను కూడా తప్పిదాలు చేశాను. కానీ తరుచుగా కాదు. కాబట్టి ఆయన దృష్టిలో నాకు స్టాంప్ లాంటి అనుమతి లభించింది. ఆయన నన్ను ఆటోగ్రాఫ్ అడగడం నా మనసును హత్తుకుంది. ఆయన ఆటోగ్రాఫ్ అడిగిన క్షణం కాస్త ఆశ్చర్యానికి గురయ్యాను. ఆ తర్వాత ఆటోగ్రాఫ్ ఇచ్చాను.'అని ధోనీ గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2023 సీజన్ సందర్భంగా ధోనీని గవాస్కర్ ఆటోగ్రాఫ్ అడిగి తీసుకున్నాడు. తన షర్ట్‌పై మరి సైన్ చేయించుకున్నాడు.



# ఆ ఆటగాడికి అభిమానిగా మారిన సురేష్‌రైనా.. ఎవరంటే?




సంజూ శాంసన్ గాయపడిన తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరఫున ఓపెనర్‌గా ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. వైభవ్ సూర్యవంశీకి లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. వైభవ్ మొదటి బంతికే సిక్స్ కొట్టి ఆటను ప్రారంభించాడు. అనంతరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తన చిన్న ఇన్నింగ్స్ తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ముఖ్యంగా టీమిండియా మాజీ క్రికెటర్ సురేష్ రైనా వైభవ్ బ్యాటింగ్‌కు మంత్రముగ్ధుడయ్యాడు.ఎఖఒ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఎఖఒ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఆర్సీబీపై వైభవ్ ఫియర్‌లెస్ బ్యాటింగ్ ను చూసిన సురేష్ రైనా ఒక పాట పాడటం ప్రారంభించాడు. వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 14 సంవత్సరాలు మాత్రమే అని.. కానీ అతని స్వభావం, నిర్భయమైన శైలి, ఆటను అర్థం చేసుకోవడం, ప్రశాంతమైన శరీర భాష వైభవ్ అనుభవజ్ఞుడైన ఆటగాడని చూపిస్తాయని సురేష్ రైనా అన్నాడు. వైభవ్ ఆడేందుకు సిద్ధంగా ఉంటాడని.. ఎప్పుడూ భయపడడంటూ చెప్పుకొచ్చాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో వైభవ్ సూర్యవంసీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ ఇన్నింగ్స్ లో వైభవ్ 2 సిక్సర్లు కూడా కొట్టాడు. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీని తమ జట్టులోకి రూ.1.1 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిందని తెలిసిందే. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఈ మ్యాచ్ గురించి చెప్పాలంటే..రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో రాజస్థాన్ మంచి ఆరంభాన్ని ఇచ్చింది కానీ చివరి ఓవర్లలో ఆ జట్టు పతనమైంది. ఈ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయాన్ని సాధించింది.

# హంతకులను రక్షించేవారు సిగ్గుపడాలి.. పాక్ ఉప ప్రధానిపై ఆ దేశ క్రికెటర్ ఫైర్!

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ఘటనపై పాకిస్థాన్ ఉపప్రధాని ఇషాక్ దార్ చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అలాంటి ప్రకటనల వల్ల దేశమంతా బాధపడుతోందని కనేరియా వ్యాఖ్యానించాడు. ఉగ్రవాదులను 'స్వాతంత్ర్య సమరయోధులు' అంటూ ప్రేలాపనలు చేసిన పాక్ ఉపప్రధానిపై డానిష్ కనేరియా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించాడు.ఎఖఒ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?ఎఖఒ 2025: 9 మ్యాచ్‌ల్లో 2 విజయాలు.. రాజస్థాన్ ప్లేఆఫ్స్ సమీకరణాలు ఇవే..?దీనిపై స్పందిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టాడు. ఇది అవమానకరమే కాకుండా.. ఉగ్రవాదానికి మద్దతిస్తున్నాం.. ప్రోత్సహిస్తున్నామంటూ బహిరంగంగా అంగీకరించినట్లు అయిందని డానిష్ కనేరియా తీవ్రంగా మండిపడ్డాడు. ఇప్పటికే పాక్ ప్రధాని మౌనంగా ఉండటంపై డానిష్ ప్రశ్నల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసందే. దీంతో పాటు ఉగ్రవాదులను కాపాడటంతో పాటు ఆశ్రయం కల్పించడంపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తూనే ఉన్నాడు. తాను పాకిస్థాన్ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదని స్పష్టం చేశాడు.అయితే అందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ వారిని 'స్వాతంత్ర్య సమరయోధులు' సంభోదించడం గమనార్హం. ఈ వ్యాఖ్య పట్ల కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇషాన్ దార్ ప్రకటనను 'అవమానకరమైనది' అని అభివర్ణించాడు. ఇది ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్లు బహిరంగంగా అంగీకరించిందని పేర్కొన్నాడు.ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ, "ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు కావచ్చు" అని ఇషాక్ దార్ అన్నారు. అంతకుముందు, ఈ విషయంపై పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మౌనంగా ఉండటాన్ని కూడా కనేరియా విమర్శించారు. ఆయన 'ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని, వారిని పెంచుతున్నారని' డానిష్ కనేరియా ఆరోపించారు.మాజీ క్రికెటర్ ఉగ్రవాదం పట్ల తన దేశ ప్రభుత్వ వైఖరి గురించి చాలా గట్టిగా మాట్లాడాడు. వారిని రక్షించడం, ఆశ్రయం కల్పించడంపై బహిరంగంగా విమర్శించాడు."నేను పాకిస్తాన్ లేదా దేశ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. పాకిస్తాన్ ప్రజలు ఉగ్రవాదం చేతిలో ఎక్కువగా నష్టపోయారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే లేదా అమాయకులు హత్యకు గురైనప్పుడు మౌనంగా ఉండే నాయకత్వానికి వారు అర్హులు కాదు. శాంతి కోసం నిలబడే నాయకత్వం అవసరం ఉంది. నేను ఒకప్పుడు పాకిస్తాన్ జెర్సీని గర్వంగా ధరించాను. నేను క్రికెట్ మైదానంలో నా చెమట, రక్తాన్ని చిందించాను. కానీ చివరికి, పహల్గామ్ దాడి బాధితుల మాదిరిగానే నాపై కూడా ఎలాంటి తేడా లేకుండా వ్యవహరించారు – కేవలం హిందువు అనే కారణంగానే లక్ష్యంగా చేసుకున్నారు. ఉగ్రవాదాన్ని సమర్థించే వారికి సిగ్గుండాలి. హంతకులను రక్షించే వారికి సిగ్గుండాలి. నేను నిజానికి అండగా నిలుస్తాను.

# రాబోయే 78,000 ఏళ్లు కూడా మార్పేమి ఉండదు.. ఉగ్రదాడి నేపథ్యంలో సునీల్ గవాస్కర్ కామెంట్

న్యూఢిల్లీ: మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. పెహల్గామ్ ఉగ్రదాడి బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపారు. బెంగుళూరులో గురువారం ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలో ఆయన మాట్లాడుతూ కొన్ని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భారతీయులపై ఆ ఘటన తీవ్ర ప్రభావం చూపిందన్నారు. దాడికి పాల్పడిన కుట్రదారుల్నిఓ ప్రశ్న అడగాలనుకుంటున్నానని, ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్న వారిని కూడా ఓ ప్రశ్న వేయాలనుకుంటున్నానని, ఈ ఫైటింగ్‌తో ఏం సాధించామని, గత 78 ఏళ్లలో ఒక్క ఇంచు భూమి కూడా మారలేదని, అంటే రాబోయే 78 వేల ఏళ్లకు కూడా ఎటువంటి మార్పు ఉండబోదని , మరి అలాంటప్పుడు శాంతియుతంగా ఎందుకు జీవించడం లేదని గవాస్కర్ ప్రశ్నించారు. దేశాన్ని ఎందుకు బలోపేతం చేయడం లేదని అడగారు. స్టార్ స్పోర్ట్స్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు మృతిచెందారు. దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకున్నది. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. దీన్ని పాకిస్థాన్ సిరీయస్‌గా తీసుకుని.. దౌత్య సంబంధాలను బ్రేక్ చేసింది.




# బ్లాక్ రైస్‌తో బోలేడు లాభాలు.. అస్సలు ప్రయోజనాలు తెలిస్తే వదిలిపెట్టరు



బ్లాక్ రైస్, ఎమ్పెరర్ రైస్ లేదా ఫార్బిడెన్ రైస్గా కూడా పిలవబడుతుంది. ఇది అధిక పోషకాలతో నిండిన ప్రత్యేకమైన రకం రైస్. ఈ రైస్ లో ఉన్న విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల శక్తి దానిని "సూపర్ ఫుడ్"గా నిలబెడుతుంది. చరిత్రలో దీన్ని చైనా రాజవంశానికి మాత్రమే అందుబాటులో ఉండే రైస్గా గుర్తించారు, అందుకే దీన్ని "నిషేధిత రైస్" అని కూడా పిలిచారు. ఆరోగ్య ప్రయోజనాలు యాంటీఆక్సిడెంట్ల శక్తి బ్లాక్ రైస్ లో ఆంథోసైనిన్ అనే రసాయనం అధికంగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కేన్సర్, గుండె జబ్బులు వంటి సమస్యల నుండి రక్షణ కల్పిస్తుంది. ఆంథోసైనిన్లు వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో, కణజాలాల రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. బ్లాక్ రైస్ లో ఐరన్, విటమిన్ ఇ, జింక్ వంటి ఖనిజాలు , విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనిర్మాణంలో, చర్మ ఆరోగ్యంలో, ఇమ్యూన్ సిస్టమ్ బలపరిచే పనిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ ఆహారాలతో నిద్రలేమి సమస్యకు చెక్.. హాయిగా నిద్రపోండి!!" హృదయ ఆరోగ్యం బ్లాక్ రైస్ లో అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండెకు మేలు చేస్తాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి గుండె నాళాల్లో కాషాయాలను తగ్గిస్తుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల ముప్పును తగ్గిస్తుంది. డయాబెటిస్ నియంత్రణ బ్లాక్ రైస్ లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలో ఉన్న అధిక ఫైబర్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ అంతటా సమానంగా విడుదలవుతుంది. "అటుకులతో చేసిన ఆహారం తింటున్నారా?" బరువు తగ్గించడంలో సహాయపడుతుంది బ్లాక్ రైస్ లో అధికమైన డైట్ ఫైబర్ కారణంగా దీనిని తినడం వల్ల ఎక్కువసేపు తృప్తిగా ఉంటుంది. ఇది ఆకలిని నియంత్రించడంలో మరియు బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బ్లాక్ రైస్‌లోని ఆంథోసైనిన్ మిశ్రమాలు చర్మానికి మేలు చేస్తాయి. బ్లాక్ రైస్ ను ఆహారంలో చేర్చడం వృద్ధాప్య ఛాయలను తగ్గించి చర్మానికి అందాన్ని అందిస్తుంది. పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న లివర్ డిటాక్సిఫికేషన్ బ్లాక్ రైస్ లో యాంటీఆక్సిడెంట్లు మరియు పోషకాలు ఉన్నందున ఇది లివర్‌ను డిటాక్సిఫై చేస్తుంది. ఇది హానికరమైన టాక్సిన్లను తొలగించి లివర్ పనితీరును మెరుగ ుపరుస్తుంది. అంతే కాకుండా దీని యాంటీఆక్సిడెంట్ శక్తి కణజాల రక్షణకు సహాయ పడుతుంది. కేన్సర్ కణాల పెరుగుదలను నిరోధిం చడంలో సహాయకంగా ఉంటుంది. బ్లాక్ రైస్ ను పులావు, సలాడ్, లేదా డ్రింక్స్ రూపంలో ఉపయోగించవచ్చు. ఇది సాధారణ రైస్ కంటే ఎక్కువ సమయం ఉడకడానికి పడుతుంది, కానీ దాని పోషకవిలువ దీనిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. బ్లాక్ రైస్ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలనుకునే వారందరికీ అనువైన ఆహారం. ఇది కేవలం రుచి మాత్రమే కాదు. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. రోజువారీ ఆహారంలో దీన్ని చేర్చడం ద్వారా ఆరోగ్యాన్ని బలపరుచుకోవచ్చు.

# బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటున్నారా? ఇది దంతాలను దెబ్బతీస్తుందా?

బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినడం సాంప్రదాయంగా చాలా మందికి అనవాయితీ. అయితే దంతాలు తోముకున్న వెంటనే ఆహారం తీసుకోవడం సరైనదేనా? తింటే ఏమవుతుంది.ఇది తరచుగా మనం ఎదుర్కొనే ప్రశ్న. దీనిపై వైజ్ఞానిక అభిప్రాయం ,ఆరోగ్య దృష్టిలో కొన్ని ముఖ్యమైన అంశాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. దంత నిపుణుల అభిప్రాయం ప్రకారం, టిఫిన్ తినడానికి ముందు బ్రష్ చేయడం మంచి అలవాటు. ఇది నోటి శుభ్రతను మెరుగుపరుస్తుంది, అయితే టిఫిన్ తినడంలో కొంత విరామం పెట్టడం మంచిది. దంతాలను తోముకోవడం ఎందుకు ముఖ్యం? ప్లాక్ తొలగించడం: దంతాలపై పేరుకుపోయే ఆహారపు అవశేషాలు, బ్యాక్టీరియా కలిసి ప్లాక్ అనే పొరను ఏర్పరుస్తాయి. ఈ ప్లాక్ దంతాల ఎనామెల్‌ను దెబ్బతీసి, క్యావిటీలకు కారణమవుతుంది. బ్రష్ చేయడం ద్వారా ఈ ప్లాక్‌ను తొల గించి, దంతాలను రక్షిస్తాయి. బ్యాక్టీరియా ప్లాక్‌లో పెరిగి, దంత క్షయం, చిగుళ్ల వ్యాధులకు కారణ మవుతాయి. కనుక బ్రష్ చేయడం ద్వారా ఈ బ్యాక్టీరియాను తొలగి ంచి, నోటి ఆరోగ్యాన్ని కాపాడుక ుంటాము. "ఖాళీ కడుపుతో ఈ ఒక్క జ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!" బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకో వడం వల్ల కలిగే ప్రభావాలు: ఎనామెల్ ఎరోషన్: దంతాల ఎనామెల్ ఒక రకమైన మినరల్. బ్రష్ చేసిన వెంటనే ఆహారం తీసుకుంటే, ఎనామెల్ సున్నితంగా మారి, ఆహారంలోని ఆమ్లాలు దానిని దెబ్బతీస్తాయి. దీని వల్ల దంతాలు పసుపు రంగులోకి మారి, సున్నితంగా మారతాయి. బ్రష్ చేసిన తర్వాత వెంటనే ఆహారం తీసుకుంటే, మళ్ళీ ప్లాక్ ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రష్ చేయడం వల్ల కలిగే ప్రయోజనం తగ్గిపోతుంది. ఎనామెల్ దెబ్బతినడం వల్ల దంతాలు చల్లని, వేడి ఆహారాలకు సున్నితంగా మారతాయి. "పొద్దుతిరుగుడు గింజల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలు!' పవన్ కళ్యాణ్ వన్ మాన్ షో.! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న జీర్ణవ్యవస్థపై ప్రభావం: బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తింటే నోటిలో సలైవా ఉత్పత్తి తగ్గి జీర్ణక్రియ కొంత నెమ్మదిగా జరిగే



అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, టిఫిన్‌లో ఉన్న కార్బోహైడ్రేట్లు సంపూర్ణంగా జీర్ణం కావడానికి సమయంపడుతుంది. అటు టూత్‌పేస్ట్‌లో ఉండే పదార్థాలు, ముఖ్యంగా ఫ్లోరైడ్, నోటి రుచిని తాత్కాలికంగా మార్చుతాయి. ఇది టిఫిన్‌లోని రుచులను ఆస్వాదించకుండా చేస్తుంది. బ్రష్ తర్వాత నోట్లో జూఉ స్థాయి: బ్రష్ చేసిన వెంటనే నోట్లోని జూఉ స్థాయి ఆల్కలైన్‌గా మారుతుంది. ఇది కొంతకాలం వరకు ఆహారాన్ని జీర్ణించడంలో అవరోధం కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల, ఆహారం తినడం కొద్దిగా ఆలస్యం చేస్తే మంచిది. బ్రష్ చేసిన వెంటనే కాకుండా 10-15 నిమిషాల తర్వాత టిఫిన్ వంటి ఆహారాలు తినడం ఉత్తమం. ఈ సమయం గరిష్టమైన జీర్ణక్రియకు సహాయపడుతుంది. శక్తిని అందిస్తుంది. సరైన అలవాట్లు: బ్రష్ చేసిన తర్వాత సాదారణ నీటితో నోటిని శుభ్రం చేయండి. తర్వాత తగిన విరామం ఇచ్చి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. టిఫిన్ తర్వాత మళ్లీ బ్రష్ చేయకపోయినా, నోటి శుభ్రత కోసం గార్గిల్ చేయడం ఉత్తమం. బ్రష్ చేసిన వెంటనే పుల్లటి పండ్లు, జ్యూస్‌లు, సోడా వంటి ఆమ్లత్వం ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది కాదు. అయితే, ఒకవేళ మీరు బ్రష్ చేసిన వెంటనే టిఫిన్ తినక తప్పకపోతే, కనీసం 30 నిమిషాల తర్వాత తినడం మంచిది.

# మిరియాలు మన ఆరోగ్యానికి చేసే మేలు మరువతరమా!

మనం వంటల్లో ప్రతిరోజు మిరియాలు వాడుతూ ఉంటాం. మిరియాలు మనం ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసులలో ఒకటి. ఇది మనం తినే ఆహారాలలో ఘటైన రుచిని ఇవ్వడంతో పాటు మనకు తెలియకుండానే మనకు ఎంతో ఆరోగ్యాన్ని కూడా ఇస్తుంది. మసాలా దినుసుల రారాజుగా చెప్పే మిరియాలను ప్రతిరోజు ఆహారంలో పరిమితంగా వినియోగిస్తే మిరియాలలో ఉండే ఔషధ గుణాలు మన ఆరోగ్యాన్ని కాపాడడానికి దోహదం చేస్తాయి. మిరియాలలో పోషకాలు మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. మిరియాలలో బోలెడన్ని పోషకాలు ఉంటాయి. మిరియాలలో విటమిన్ సి, క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ కే, కాపర్, ఐరన్ మరియు మాంగనీస్ ఉంటాయి. మిరియాలలో సంతృప్త కొవ్వులు, కొలెస్ట్రాల్ మరియు సోడియం చాలా తక్కువగా ఉంటాయి. "పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?" మిరియాలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మిరియాలు మన జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మిరియాలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు మన శరీరానికి ఎంతో బాగా దోహదం చేస్తాయి. డయాబెటిస్ రాకుండా మిరియాలు మనలను కాపాడుతాయి. మిరియాలు మన పోషకాల శోషణ పెంచుతాయి. మిరియాలలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిరియాలతో ఈ అనారోగ్య సమస్యలకు చెక్ నరాల సంబంధిత సమస్యలు ఉన్నవారు మిరియాలను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలు మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంతోపాటు మన బరువు తగ్గడానికి మిరియాలు ఎంతో బాగా దోహదం చేస్తాయి. గొంతు నొప్పి జలుబు, వైరల్ ఫీవర్ వంటి ఇబ్బందులతో బాధపడేవారు మిరియాలు ఆహారంలో భాగంగా తీసుకుంటే వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది. మిరియాలతో కీళ్ళవాతం నుండి ఉపశమనం మిరియాలు యాంటీసెప్టిక్ గా ఉపయోగపడతాయి. ఆర్థరైటిస్ తో బాధపడే వారికి కూడా మిరియాలు, కీళ్లవాతం నుంచి ఉపశమనం పొందడానికి దోహదం చేస్తాయి. ఇక ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మిరియాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే చాలా మంచిది. అయితే మిరియాలను మితంగానే తీసుకోవాలి అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.



# ఉదయాన్నే మొలకలు తింటే ఏం జరుగుతుందో తెలుసా..?





మొలకలలో విటమిన్ సి, ఫైబర్, జింక్, ఇనుము, కాల్షియం, ఫోలెట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మొలకల్లో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు తగ్గి జీర్ణక్రియ పనితీరు మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారికి మొలకలు చాలా సహాయపడతాయంటున్నారు.ఉదయం మొలకలు తినడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. మొలకలు పోషకాల గని. వీటిని ఉదయం తినడం వల్ల మన శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మొలకలు తినడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు: మొలకలు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఉదయం మొలకలు తినడం వల్ల మనం రోజంతా చురుగ్గా ఉంటాము.మొలకల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకం నివారిస్తుంది. మొలకల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తాయి. "ప్రతిరోజూ గుడ్డు తింటే గుండె ఆరోగ్యానికి మంచిదా? చెడ్డదా?." మొలకలు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఆహారం. ఇవి ఎక్కువసేపు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తాయి. దీంతో మనం అనవసరంగా తినడం నివారిస్తాయి.మొలకల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును తగ్గిస్తాయి, రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.మొలకల్లో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని స్వేచ్ఛా రాశుల నుండి రక్షిస్తాయి. ఇవి ముడతలు పడకుండా నిరోధిస్తాయి, చర్మాన్ని మృదువుగా చేస్తాయి. ఏ రకమైన మొలకలు తినాలి? పెద్ద వరి మొలకలు: ఇవి ప్రోటీన్, ఫైబర్‌కు మంచి మూలం. కంది మొలకలు: ఇవి ఐరన్, కాల్షియంకు మంచి మూలం. మినప మొలకలు: ఇవి విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్‌కు మంచి మూలం. ఎలా తినాలి? సలాడ్‌లలో: మొలకలను సలాడ్‌లలో వేసుకొని తినవచ్చు. సూప్‌లలో: సూప్‌లలో వేసుకొని తినవచ్చు. స్మూతీలలో: స్మూతీలలో వేసుకొని తినవచ్చు. సాంబార్‌లో: సాంబార్‌లో వేసుకొని తినవచ్చు. " చికెన్ పచ్చడి తింటున్నారా..?! 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ు ముఖ్యమైన విషయం: మొలకలను శుభ్రంగా కడిగి, తగినంత నీరు పోసి, చీకటి ప్రదేశంలో వేసి మొలకలు వేయాలి. మొలకలు వేసిన తర్వాత వాటిని రోజుకు రెండుసార్లు కడిగి, తడి లేకుండా వేయాలి. ముగింపు: మొలకలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని తరచూ తినడం ద్వారా మనం ఆరోగ్యంగా ఉండవచ్చు.

# శీతాకాలంలో ఆకుకూరలు వీరికి డేంజర్... తెలుసుకోండి!

చాలామంది ఆకుకూరలను ఇష్టంగా తింటారు. ఆకుకూరలలో ఉండే పోషకాలు మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తాయని బలంగా నమ్ముతారు. ప్రతిరోజు ఆకుకూరలను తింటే ఆరోగ్యం అని కూడా చాలామంది భావిస్తూ ఉంటారు. అయితే ఆకుకూరలు తినడం మంచిది అయినప్పటికీ అతిగా ఆకుకూరలను తినడం ఏమాత్రం మంచిది కాదు. వర్షాకాలంలోనూ, శీతాకాలంలోనూ కొన్ని రకాల ఆకుకూరలను తినడం కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఇబ్బంది కలిగిస్తుంది. ఆకుకూరలతో ఆరోగ్యం ఒకరకంగా చెప్పాలంటే కొంతమందికి ఆకుకూరలు ఎక్కువగా తినడం విషంతో సమానం అని చెప్పొచ్చు. ఇక శీతాకాలంలో ఎవరు ఎక్కువగా ఆకుకూరలు తినకూడదు? తినడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది? అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆకుకూరలు నిస్సందేహంగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతిరోజు ఏదో ఒక ఆకుకూరను ఆహారంగా తీసుకుంటే ఉత్సాహంగా ఉండేందుకు దోహదం చేస్తుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?" ఆకు కూరలలో ఫుల్ పోషకాలు ఆరోగ్యం కోసం వేలు, లక్షలు ఖర్చు పెట్టేవారు ఆకుకూరలతో ఆహారాన్ని అలవాటు చేసుకుంటే ఆసుపత్రి ఖర్చులు కొంతవరకు తగ్గించవచ్చని వైద్యులు చెబుతారు. ఆకుకూరల్లో కొవ్వు పదార్థాలు తక్కువగా ఉండడం, ప్రోటీన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉండడం వంటి కారణాలతో అవి మన ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని చెబుతారు. వీళ్ళు ఆకుకూరలు తినొద్దు అయితే ప్రస్తుతం శీతాకాలం కావడంతో మార్కెట్లో రకరకాల ఆకుకూరలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ముఖ్యంగా శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలు తినకూడని వారు ఎవరు అంటే.. గ్యాస్ సంబంధిత సమస్యలతో బాధపడేవారు ఆకుకూరలు ఎక్కువగా తినకూడదు. ఆకుకూరలలో ఎక్కువగా ఫోలేట్ ఉంటుంది ఇది గ్యాస్ సమస్యను మరింత తీవ్రతరం చేసి వారిని ఇబ్బందికి గురిచేస్తుంది. 5గురు కేంద్రమంతులతో పాటు ఎంపీను కలుస్తున్న ఆఎ అఓ.. ఈ సమస్యలుంటే ఎక్కువ ఆకుకూరలు తినరాదు ఇక అలర్జీ సమస్యలతో బాధపడేవారు, గర్భిణీలు శీతాకాలంలో ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. ఆకుకూరల్లో ఆక్సలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇది అలర్జీ సమస్యను మరింత పెంచుతుంది. అంతేకాదు కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఎక్కువ ఆకుకూరలను తినకూడదు. శీతాకాలంలో కీళ్ల నొప్పులు ఎక్కువ బాధిస్తాయి. అటువంటివారు ఆకుకూరలు తింటే ఆ సమస్య మరింత పెరుగుతుంది . "కాకరకాయతో కలిపి ఈ ఆహారాలు అస్సలు తినొద్దు.. ఎంత డేంజరంటే?" హై బీపీతో పాటు ఈ సమస్యలున్న వారు ఆకుకూరలు తినకండి కిడ్నీ సమస్యలతో బాధపడే వారు కూడా ఎక్కువ ఆకుకూరలను తినకుండా ఉంటేనే మంచిది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు కూడా ఎక్కువ ఆకుకూరలకు దూరంగా ఉండాలి..అధిక రక్తపోటు సమస్య ఉన్నవారు ఆకుకూరలను ఎక్కువగా తినకూడదు. ఇది ప్రయోజనాన్ని చేకూర్చటానికి బదులు ఆరోగ్యానికి హాని చేస్తుంది. కాబట్టి ఈ సీజన్లో ఎక్కువ అక్కకూరలకు దూరంగా ఉండటం మంచిది






# వరుణ్ డిజాస్టర్ మూవీ.. వెబ్ సిరీస్ గా వస్తుందా?




టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ గురించి అందరికీ తెలిసిందే. మెగా కాంపౌండ్ నుంచి వచ్చిన ప్రిన్స్.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. వైవిధ్యమైన ప్రాజెక్టులకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు. కానీ కొంత కాలంగా సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో గానీ.. ఆయన సినిమాలు క్లిక్ అవ్వడం లేదు. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన వరుణ్.. అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయారు. అందులో ఒకటైన మట్కా సినిమాలో ఆయన వివిధ భిన్నమైన రోల్స్ లో సందడి చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా డిజాస్టర్ గా మారినా.. వరుణ్ తేజ్ మాత్రం తన లుక్స్ అండ్ యాక్టింగ్ టాలెంట్ తో అలరించారని చెప్పాలి. అయితే మట్కా మూవీ కోసం ఇప్పుడెందుకు చర్చ అనుకుంటున్నారా? నిజానికి.. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. రీసెంట్ గా ఆయన తాను నటిస్తున్న మట్కా కింగ్ వెబ్ సిరీస్ షూటింగ్ ను పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఓ కేక్ తో పాటు రెడ్ క్లాత్ ఉన్న పిక్ ను షేర్ చేశారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవ్వనున్న ఆ సిరీస్ కు సైరత్ ఫేమ్ నాగరాజ్ మంజులే దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధార్థ్ రాయ్ కపూర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే మట్కా కింగ్ సిరీస్.. ముంబయిలో గ్యాంబ్లింగ్ బ్యాక్ డ్రాప్ తో తీస్తున్నట్లు తెలుస్తోంది. 60స్ కాలం నాటి కథతో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం వరుణ్ మట్కా స్టోరీలా అనిపిస్తుందని చెప్పాలి. అయితే అప్పుడు డిజాస్టర్ అయిన మట్కా మూవీ.. ఇప్పుడు ఓటీటీలో సిరీస్ రూపంలో తీసుకొస్తున్నారా అని నెటిజన్లు క్వశ్చన్ చేస్తున్నారు. మట్కా స్టోరీ లైన్ తీసుకుని కొత్తగా తీశారేమోనని ఇంకొందరు మూవీ లవర్స్ కామెంట్స్ పెడుతున్నారు. అయితే నాగరాజ్ మంజులే మంచి టాలెంట్ ఉన్న డైరెక్టర్ అన్న విషయం తెలిసిందే. బెస్ట్ అవుట్ పుట్ ఇవ్వడానికి ట్రై చేస్తుంటారు. విజయ్ వర్మ తన యాక్టింగ్ తో ఎప్పుడూ మెప్పిస్తుంటారు. ఆయనతోపాటు సిరీస్ లో గుల్షన్ గ్రోవర్, కృతికా కమ్రా, సాయి తమ్హంకర్ సహా పలువురు ఉన్నారు. మరి మట్కా కింగ్ వెబ్ సిరీస్ ఎలా ఉంటుందో.. ప్రేక్షకులను మెప్పిస్తుందో లేదో వేచి చూడాలి.

# ఆ మూవీ కాంతారను మించుతుందట!



సాహిత్య అకాడమీ అవార్డ్ విన్నర్ సుధీర్ అత్తవర్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కొరగజ్జ. త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ మూవీ, త్వరలోనే ఆడియన్స్ ముందుకు రానుంది. కర్ణాటక, కేరళలోని కరావళి ప్రాంతంలో ముంబైలోని కొన్ని ఏరియాల్లో పూజించే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ సినిమా స్టోరీ ఉంటుంది. సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీతో తాను సంగీతంలో సరికొత్త ప్రయోగాలను చేశానని అన్నారు.కొరగజ్జ సినిమాకు మ్యూజిక్ పరంగా చాలా పరిశోధన చేయాల్సి వచ్చిందని తన అనుభవాన్ని గురించి పంచుకున్నారు. కొరగజ్జ కోసం గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చిందని అందుకే మ్యూజిక్ చేయడానికి ఎక్కువ టైమ్ పట్టిందని గోపీ సుందర్ తెలిపారు. తులునాడు లోని ఆచారవ్యవహాలు, కల్చర్ ను అర్థం చేసుకుని ట్యూన్స్ కంపోజ్ చేశానని, మొత్తం ఈ సినిమాలో ఆరు సాంగ్స్ ఉన్నాయని వాటిలో వేటికవే స్పెషల్ గా అనిపిస్తాయని తెలిపారు. కొరగజ్జలోని సాంగ్స్ శ్రేయా ఘోషల్, సునిధి చౌహాన్, శంకర్ మహదేవన్, జావేద్ అలీ, అర్మాన్ మాలిక్, స్వరూప్ ఖాన్ లాంటి ప్రముఖ సింగర్స్ పాడారని గోపీ సుందర్ వెల్లడించారు. ఈ సినిమా కాంతార కంటే భిన్నంగా ఉంటుందని, 800 ఏళ్ల నాటి గిరిజనుల సంబంధిత దేవుడి కథతో ఈ సినిమా తెరకెక్కుతుందని డైరెక్టర్ సుధీర్ అత్తవర్ తెలిపారు. కర్ణాటక, కేరళలో వేలమంది దేవతలున్నారని, అందులో కాంతర సినిమాలో ఒకరిని మాత్రమే చూపించారని, ఈ పరిశోధనలో ఈపీ శ్రీ విద్యాధర్ శెట్టి తనకెంతో సాయం చేశారని సుధీర్ తెలిపారు. ఈ మూవీలో కబీర్ బేడి, సందీప్ సోపార్కర్, శృతి, భవ్య కీలక పాత్రల్లో నటించగా, త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# తమిళ దర్శకుడితో మూవీ.. నాని ఏమన్నాడంటే..



నేచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ సినిమా హిట్ 3 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో అర్జున్ సర్కార్ అనే పాత్రలో నాని వయొలెంట్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నారు. ఈ సినిమాలో నాని నటుడిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా వ్యవహరించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచాయి. మే 1న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో నాని పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూలో నాని, తన తదుపరి ప్రాజెక్టుల గురించి వివరించారు. ప్రస్తుతం నాలుగు స్క్రిప్టులపై చర్చలు జరుగుతున్నాయనీ, వాటిలో ఏది ముందుగా సెట్స్ మీదకి వెళుతుందో ఇంకా తేలలేదన్నారు. ఈ మధ్యకాలంలో నానికి సంబంధించి తమిళ దర్శకుడు సీబి చక్రవర్తితో ఓ సినిమా చర్చల్లో ఉందన్న వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే ప్రశ్నను అడిగినప్పుడు నాని ప్రత్యక్షంగా స్పందిస్తూ, “అది రూమర్ కాదు. మేము నిజంగా చర్చల మధ్యలో ఉన్నాం,” అని పేర్కొన్నారు. “మేము చాలా రోజులుగా నాలుగు ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నాం. కానీ వాటిలో ఏది ముందుగా మొదలవుతుందో చెప్పలేము. సీబితో ప్రాజెక్ట్ గురించి మాత్రం చాలా ఆసక్తిగా ఉన్నా,” అని నాని తెలిపారు. ఈ ప్రకటనతో ఆ ప్రాజెక్ట్ అధికారికంగా దాదాపు కన్ఫర్మ్ అయినట్లేనని అభిమానులు భావిస్తున్నారు. సీబి చక్రవర్తి గతంలో డాన్ అనే తమిళ చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆయన ప్రత్యేకమైన కథ చెప్పే విధానం నానికి నచ్చిందని సినీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి.ఇక హిట్ 3 విషయానికొస్తే, ఇందులో నాని పవర్ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడు. అయితే నిర్మాతగా వ్యవహరించినప్పటికీ, తనలోని నిర్మాతను పూర్తిగా పక్కనబెట్టి నటనపైనే దృష్టి పెట్టానని నాని అన్నారు. “నేను సెట్లో ఉన్నప్పుడు నిర్మాత కాదు, నటుడిగా ఉంటాను. ఈ సినిమా కోసం ఏది కావాల్సినదైనా ఇచ్చాను. కానీ నిర్మాతగా ఎక్కువగా కనిపించలేదు,” అని చెప్పారు. క్రియేటివ్ వర్క్ మీద ఎక్కువగా ఆసక్తి చూపే తాను, టెక్నికల్ డీటెయిల్స్, డీల్స్ విషయంలో తన టీమ్‌కే పూర్తి బాధ్యతలు ఇచ్చానని నాని తెలిపారు. “ఒకసారి డిస్ట్రిబ్యూషన్, ఓటీటీ డీల్ క్లోజ్ అయిందని టీమ్ చెబితే, సింపుల్‌గా సైన్ చేస్తాను. ఎక్కువ ఆలోచించను. నటుడిగా నా పనిలోనే మునిగిపోతాను,” అని నాని చెప్పారు. ఈ మాటలతో నాని తన పాత్రల్లో ఎంతగా ఇమిడిపోతాడో, అలాగే తన సినిమాలపై చూపే నిబద్ధత ఏ రేంజ్‌లో ఉంటుందో స్పష్టమవుతోంది. హిట్ 3 తర్వాత ప్యారడైజ్, సుజీత్ ప్రాజెక్ట్, ఇప్పుడు సీబి చక్రవర్తి మూవీ వంటి ఇంట్రెస్టింగ్ లైనప్‌తో నాని మరోసారి తన పవర్ఫుల్ లైనప్ ను చూపిస్తున్నారు.

# సేతుపతితో పూరి పాత పద్ధతిలోనేనా?

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కథానాయకుడిగా పూరి జగన్నాథ్ ఓ సినిమాకు సన్నాహాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్టోరీ లాక్ అయిన నేపథ్యంలో ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. పూరి శైలికి భిన్నమైన కథ కావడంతోనే సేతుపతి అంగీకరించి ముందుకొచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఇది పూరి మార్క్ చిత్రమా? అతడి శైలిని పక్కనబెట్టి చేస్తున్నాడా? అన్నది పక్కన బెడితే సినిమాలో నటీనటులకు భారీ పారితోషికం చెల్లించి మరీ రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. విజయ్ సేతుపతి ఈ సినిమాకు హాయ్యెస్ట్ రెమ్యునరేషన్ తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ రేంజ్ లో పారితోషికం సేతుపతి ఇప్పటి వరకూ ఏ సినిమాకు తీసుకోలేదంటున్నారు. ఆ రకంగా సేతుపతి కెరీర్ లో తొలి భారీ పారితోషికం అందుకున్న చిత్రంగా నిలిచిపోతుందంటున్నారు. అలాగే సినిమాలో ఓ కీలక పాత్రకు టబును ఎంపిక చేసారు. ఆమె కూడా భారీగానే ఛార్జ్ చేస్తోందట. పారితోషికం విషయంలో సీనియర్ నటి రూపాయి కూడా తగ్గలేదంటున్నారు. ఈ సినిమాకు టబు కూడా చాలా రోజులు డేట్లు కేటాయించాల్సి వస్తోందిట. సినిమాలో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంకా కన్ఫమ్ కాలేదు. మరి పూరి ఆమెకు ఎంత చెల్లిస్తాడో? పారితోషికాలు చెల్లించడంలో పూరి ఎక్కడా రాజీ పడడు. నటీనటులు అడిగినంత చెల్లిస్తాడు. వాళ్లతో బేరసారాలు కూడా ఆడడని పూరికి పేరుంది.





# శివనామస్మరణ తో ఇండియా మోతెక్కాల్సిందే!

శివయ్యపై సినిమాలు కొత్తేం కాదు. శివుడిపై నాటి రోజుల్లో ఎన్నోహిట్ చిత్రాలున్నాయి. ఆ తర్వాత కాలంలో ట్రెండ్ కు తగ్గట్టు శివయ్యపై సినిమాలొచ్చాయి. అయితే ఇప్పుడు మరింత అడ్వాన్స్ గా శివనాస్మరణను టాలీవుడ్ ఎన్ క్యాష్ చేసుకుంటుంది. పౌరాణిక-ఫాంటసీ చిత్రాలు ట్రెండ్ గా మారడంతో? శివయ్యను ఎక్కువగా హైలైట్ చేస్తున్నారు. ఇటీవలే తమన్నా నటించిన ‘ఓదెల2‘ అలాంటి కాన్సెప్ట్ తోనే తెరకెక్కింది. అలాగే ‘శివం భజే‘ శివుడు కీలకంగా రూపొందింది. ఈ రెండు ఈ మధ్య కాలంలో రిలీజ్ అయి మంచి ఫలితాలు సాధించాయి. తాజాగా పాన్ ఇండియాలో శివ నామస్మరణకు రంగం సిద్దమవుతోంది. మంచు విష్ణు ప్రతిష్టాత్మకంగా ‘కన్నప్ప‘ ప్రాజెక్ట్ ను పట్టాలెక్కించిన సంగతి తెలిసిందే. మంచు ఫ్యామిలీకి ఈ సినిమా ఓ డ్రీమ్ ప్రాజెక్ట్. ఎంతో కాలంగా కన్నప్ప తీయాలని ప్లాన్ చేసుకుని చిరవిగా ఈ ఏడాది రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇందులో శివును భక్తుడు కన్నప్ప కథ ఆధారంగా తెరకెక్కింది. భారీ కాన్వాస్ పై రూపొందుతున్న చిత్ర మిది. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, మోహన్ బాబు, మధు ప్రీతి ముకుందన్ లాంటి స్టార్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాకు పాజిటివ్ బజ్ మొదలైంది. సిజీ పనులు ఆలస్యమవుతోన్న నేపథ్యంలో రిలీజ్ డిలే అవుతోంది. జూన్ 27న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అలాగే పాన్ ఇండియాలో నటసింహ బాలకృష్ణ నటిస్తోన్న ‘అఖండ2‘ మరింత ప్రతిష్టాత్మకంగా రిలీజ్ అవుతుంది. బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తోన్న చిత్రంలో బాలయ్య అఘోరిపాత్రలో విశ్వరూపం చూపించబోతున్నారు. ప్రత్యేకంగా కుంభమేళా కూడా కలిసి రావడంతో? అక్కడ సన్నివేశాలు సినిమాకు హైలైట్ గా ఉంటాయని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. అఘోర పాత్రలో బాలయ్య నట విశ్వరూపం చూపిస్తారని అంచనాలు భారీగా ఉన్నాయి. అలాగే సుధీర్ బాబు హీరోగా నటించిన జఠాధర కూడా శివుడి కాన్సెప్ట్ ని ఆధారంగా చేసుకునే తెరకెక్కించారు. ఇంకా యంగ్ హీరోలు సాయి శ్రీనివాస్ నటిస్తోన్న ‘హైంధవ‘, అరవింద్ కృష్ణ నటిస్తోన్న ‘ఏ మాస్టర్ పీస్‘ శివుడి కథ ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**